


19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

బుధవారం 11 ఫిబ్రవరి 2026 పేజీలు 14


# లింగోజిగూడ - హస్తినాపురం డివిజన్‌లో పర్యటించిన మంత్రి శ్రీధర్ బాబు




కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : ఎల్బీనగర్ నియోజకవర్గం లింగోజి గూడ హస్తినాపురం డివిజన్లలో మంత్రి శ్రీధర్ బాబు మంగళవారం పర్యటించారు. డివిజన్లలో చేపట్టే పలు అభివృద్ధి పనులకు టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ , ఎమ్మెల్సీలు పట్నం మహేందర్ రెడ్డి , బొగ్గారపు దయానంద్ , కార్పొరేటర్లు ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి , బానోతు సుజాత నాయక్ లతో కలసిమంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు చేశారు.లింగోజిగూడ డివిజన్ గౌతమ్ నగర్ పరిధిలోని సీఎం రోడ్ అభివృద్ధి పనులను మంత్రి ప్రారంభించారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్పొరేటర్ లు మరియు ప్రభుత్వ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.









# పీజేఆర్ స్టేడియంలో మహాత్మా గాంధీ విగ్రహ పునఃప్రతిష్ఠ

## ఘనంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే గాంధీ



మియాపూర్,మేజర్ న్యూస్ : చందానగర్ డివిజన్ పరిధిలోని పీజేఆర్ స్టేడియంలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహ పునఃప్రతిష్ఠాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గాంధీ, డీసీ శశిరేఖ, కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ చందానగర్ బస్‌స్టాప్ వద్ద గతంలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని రోడ్డు విస్తరణ, కొత్త ఫ్లైఓవర్ నిర్మాణం కారణంగా తొలగించాల్సి వచ్చిన నేపథ్యంలో, తమ సూచనల మేరకు పీజేఆర్ స్టేడియంలో నూతనంగా పునఃప్రతిష్ఠించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీల అసోసియేషన్ సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 1.42 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్




ముషీరాబాద్ నియోజకవర్గ పరిధిలో రూ. 1.42 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు జీ హెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి గారితో కలసి ఎమ్మెల్యే ముఠా గోపాల్, ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి , ముషీరాబాద్ కార్పొరేటర్ సుప్రియ నవీన్ గౌడ్, గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్, కవాడిగూడ కార్పొరేటర్ రచన శ్రీ, బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జై సింహా, ముషీరాబాద్ డివిజన్ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి, గాంధీనగర్ డివిజన్ ప్రెసిడెంట్ రాకేష్ కుమార్, కవాడిగూడ డివిజన్ ప్రెసిడెంట్ వల్లాల శ్యామ్ యాదవ్, కార్యదర్శులు, ఆకుల అరుణ్ కుమార్, శ్రీకాంత్, సాయి కృష్ణ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. వీటిలో ముషీరాబాద్ వార్డులోని గంగపుత్ర కాలనీలో రూ. 70 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులు, గాంధీనగర్లోని మాల బస్తీలో రూ. 42 లక్షల తో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణం పనులు,కవాడిగూడ వార్డులోని అడ్వొకేట్ కాలనీలో రూ. 30 లక్షల తో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు ,

# రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి - సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### పదవులు కాదు వనస్థలి అభివృద్ధికి నిధులు కావాలని కోరిన కార్పొరేటర్ రావుల వెంకటేశ్వర్‌రెడ్డిని అభినందించిన మంత్రి దుద్దిళ్ల

### వనస్థలిలో 11కోట్ల 66 లక్షల అభివృద్ధి పనులకు శంఖుస్థాపన

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎన్నికలతో సంభందం లేకుండా అభివృద్ధి - సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఐటి ఇండస్ట్రీయల్ శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. నాకు పదవులు ముఖ్యం కాదు వనస్థలిపురం అభివృద్ధి కోసం కేవలం నిధులు మంజూరు చేస్తే చాలు అన్న ఒక్క హామీతో కాంగ్రెస్‌లో చేరిన కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి మధు యాష్కి సహకారంతో కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయించుకొని వనస్థలిపురం డివిజన్‌ను 98 శాతం అభివృద్ధి చేయడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్సీలు పట్నం మహేందర్‌రెడ్డి, దయానంద్, ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మధు యాష్కి గౌడ్, కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డిలతో కలిసి మంత్రి శ్రీధర్ బాబు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి నివాసం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఎన్నికలు వస్తుంటాయి,




పోతుంటాయి కానీ కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో జవాబు దారీ తనంతో పని చేస్తుందన్నారు. కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి కోరిక మేరకు వనస్థలిపురంలో మినీ రవీంద్రభారతి ఏర్పాటుకు కృషిచేస్తామని, త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని పిలిపించి శంఖుస్థాపన చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రాజశేఖర్‌రెడ్డి, సుజాత నాయక్, నాయకులు ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న, కాంగ్రెస్ పార్టీ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షులు కుట్ల నర్సింహ్మయాదవ్, బిఎన్‌రెడ్డినగర్ అధ్యక్షుడు మకుటం సదాశివుడు, వనస్థలిపురం డివిజన్ పరిధిలోని మెజారిటీ కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, కాలనీల వాసులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ సార్వత్రిక సమ్మెను జలమండలి ఉద్యోగులు జయప్రదం చేయండి

## జలమండలి ఉద్యోగుల యూనియన్ అధ్యక్షులు మొగుళ్ళ రాజిరెడ్డి



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 10 : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక, కార్పొరేట్ సంస్థలకు అనుకూల విధానాలను నిరసిస్తూ.. ఫిబ్రవరి 12న జరిగే జాతీయ సార్వత్రిక సమ్మెను జలమండలి ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఐ.ఎన్.టి.యు.సి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జలమండలి ఉద్యోగుల యూనియన్ అధ్యక్షులు మొగుళ్ళ రాజిరెడ్డి పిలుపునిచ్చారు. దేశ వ్యాప్తంగా సమ్మె నిర్వహించాలన్న కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు జలమండలి ఉద్యోగులతోపాటు ఐ.ఎన్.టి.యు.సి లోఉన్న అన్ని అనుబంధ సంఘాలు ఈ సమ్మెలో రాష్ట్ర వ్యాప్తంగా పాల్గొనాలని కోరారు. ఫాసిస్ట్ నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను, విద్యుత్ సవరణ చట్టం- 2025, వీబీజి రామ్ జీ చట్టం, విత్తన సవరణ బిల్లు, లను రద్దు చేయాలని, ఎల్ఐసీలో 100శాతం విదేశీ పెట్టుబడులను అనుమతించడం వంటి ప్రజావ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . సమ్మెలో భాగంగా కేంద్ర కార్మిక సంఘాలు ఫిబ్రవరి 12న హైదరాబాద్, బాగ్ లింగం పల్లి నుండి ఇందిరా పార్క్ వరకు నిర్వహించే భారీ నిరసన ర్యాలీ లో జలమండలి ఉద్యోగులు, ఐ.ఎన్.టి.యు.సి పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మొగుళ్ళ రాజిరెడ్డి కోరారు.

# తాగునీటి సరఫరాలో అంతరాయం

హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) : హైదరాబాద్ నగరానికి తాగునీరు సరఫరా చేసే మంజీరా ఫేజ్-2 లోని కలాబ్ గూర్, పటాన్‌చెరులో 25 సంవత్సరాలకు పైగా పాతబడిన హెచ్‌టి (హై టెన్షన్) ఎలక్ట్రికల్ ప్యానెల్స్‌ను తొలగించి, వాటి స్థానంలో కొత్త ప్యానెల్స్‌ను ఏర్పాటు చేయనున్నారు. అదే సమయంలో, అమీన్‌పూర్ ఎక్స్‌రోడ్ నుండి మాదీనగూడ వరకు పైప్‌లైన్‌లో ఏర్పడిన లీకేజీలను అరికట్టి, అవసరమైన చోట్ల ఎంఎస్ బ్యారెల్స్‌ను మార్పిడి చేస్తూ మరమ్మతు పనులు చేపడుతున్నారు. ఈ పనులను తేది. 11.02.2026, బుధవారం ఉదయం 6 గంటల నుంచి మరుసటి రోజు అనగా తేది. 12.02.2026, గురువారం రాత్రి 10 గంటల వరకు చేపట్టనున్నారు. కావున ఈ 40 గంటలు కింద పేర్కొన్న కొన్ని ప్రాంతాల్లో లో ప్రెజర్ తో నీటిసరఫరా, మరికొన్ని ప్రాంతాల్లో సరఫరాలో అంతరాయం కలుగుతుంది.

**అంతరాయం ఏర్పడే ప్రాంతాలు:** 1. ఓ అండ్ ఎం డివిజన్ 17: ఆర్సీ పురం, అశోక్ నగర్, జ్యోతి నగర్, లింగంపల్లి, చందానగర్, గంగారం, మదీనాగూడ, మియాపూర్. 2. ఓ అండ్ ఎం డివిజన్ 22: బీరంగూడ, అమీన్ పూర్, భాగ్యనగర్ కాలనీ. 3. ట్రాన్స్ మిషన్ డివిజన్ 2: ఆఫ్ టేక్ పాయింట్స్, బల్క్ కనెక్షన్లు. 4. ఓ అండ్ ఎం డివిజన్ 6: ఎర్రగడ్డ, ఎస్.ఆర్.నగర్, అమీర్ పేట్. 5. ఓ అండ్ ఎం డివిజన్ 9: కేపీహెచ్ బీ కాలనీ, కూకట్ పల్లి, భాగ్యనగర్ కాలనీ ప్రగతి నగర్ కాబట్టి.. పైన పేర్కొన్న ప్రాంతాల వినియోగదారులు నీటిని పొదుపుగా వాడుకోగలరని కోరడమైనది.

# 9వ ఫేస్ పార్క్ పనుల పరిశీలన

### త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశం .. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కేపిహెచ్బి 9వ ఫేస్‌లో చేపట్టిన పార్క్ అభివృద్ధి పనులను మంగళవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు , స్థానిక కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పార్క్ నిర్మాణ పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలనే లక్ష్యంతో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ , ఆనాటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ దూరదృష్టి నాయకత్వంలోనే ఈ పార్క్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని గుర్తు చేశారు. కేపిహెచ్బి డివిజన్ పరిధిలో గతంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేశామని తెలిపారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఈ పార్క్ పూర్తయితే, స్థానిక ప్రజలకు విశ్రాంతి, వినోదం, ఆరోగ్య పరిరక్షణకు ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. పనుల్లో జాప్యం లేకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, వీలైనంత త్వరగా పార్క్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ డీఈ జీవన్ రెడ్డి, ఆర్కిటెక్ట్ సౌజన్య, ఏఈ రాజీవ్, డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, రాజేష్, పాతూరి గోపి, గంగూరి శ్రీనివాసరావు, హనుమంత రావు, రాంగోపాల్, దాశరధి, చందన శ్రీనివాసరావు, వైబీజీ నాయుడు, బుచ్చిరెడ్డి తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఘనంగా మల్లన్న స్వామి కళ్యాణోత్సవం

మణికొండ , మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 10)ః మణికొండలోని మల్లన్న స్వామి కళ్యాణోత్సవంలో భాగంగా మంగళవారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మణికొండ మాజీ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటి చైర్మన్ తలారి మల్లేష్, నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ బుద్దొలు శ్రీరాములు, నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ ఏర్పుల కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రవణ్‌కుమార్, గంగాధర్, సంతోష్, శివగంగ తదితరులు పాల్గొన్నారు.

## మహీంద్రా యూనివర్శిటీలో టెడ్ఎక్స్ - అన్‌రిటెన్ ఫ్యూచర్స్ థీమ్‌తో..




జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : భవిష్యత్తు అనేది ముందే రాసిపెట్టిన పుస్తకం కాదని, అది మనం రాసుకోగలిగే ఒక ఖాళీ పేజీ అని చాటిచెబుతూ మహీంద్రా యూనివర్సిటీలో టెడ్ఎక్స్ 2026 నిర్వహించారు. 'అన్‌రిటెన్ ఫ్యూచర్స్: ఇమాజినింగ్ టుమారో, టుగెదర్' ఇతివృత్తంతో ఈ వేడుక సాగింది. యువత కేవలం వీక్షకులుగా మిగిలిపోకుండా, అర్థవంతమైన మార్పు కోసం తమ మేధోశక్తితో రేపటి ప్రపంచాన్ని నిర్మించే భాగస్వాములు కావాలన్నదే దీని లక్ష్యం. ఈ సందర్భంగా మహీంద్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ యాజులు మేడూరి మాట్లాడుతూ ఈ ఏడాది ఇతివృత్తం మా నమ్మకాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. పరివర్తనకు కేవలం అంచెలంచెలుగా సాగే పురోగతి కంటే అంతకుమించిన కృషి అవసరమని వక్తలు వివరించారు. ఆలోచనలు విజయాన్ని నిర్వచించే విధానాన్ని ప్రాథమికంగా పునర్నిర్మించేలా ప్రోత్సహించాయని తెలిపారు. పోటీ, ఫలితాల ప్రాతిపదికన కాకుండా.. సేవాభావం, కరుణ, దీర్ఘకాలిక ప్రభావం వైపు దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పూర్ణత వ్యవస్థాపకులు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అబూ వర్గీస్, గ్యాప్‌స్కిల్స్ లెర్నింగ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు డాక్టర్ భూలక్ష్మి, ఐఐఎస్సీ ప్రొఫెసర్, సెంటర్ ఫర్ సస్టైనబుల్ టెక్నాలజీస్ చైర్ డాక్టర్ జీ మాధవి లత, ఎర్త్ బ్రిగేడ్ ఫౌండేషన్ (ఎన్జీఓ) డైరెక్టర్, కో–ఫౌండర్ డాక్టర్ సరిత సుబ్రమణ్యం, సైబర్ సెక్యూరిటీ లీడర్ స్క్వాడ్రన్ లీడర్ నీరజ్ శర్మ (రిటైర్డ్), ఎడ్యువిజన్ టీఎల్ఎస్ సీఎస్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్, మెటా క్లయింట్ పార్టనర్ షరణ బీర్ కౌర్, హ్యూమన్ పొటెన్షియల్ టెక్నాలజిస్ట్ వివేక్ సుందరం పాల్గొన్నారు.

## ఉన్నత విద్యలో మూల్యాంకనంపై ఎఫ్‌డీపీ

### గీతం విశ్వవిద్యాలయంలో 13-14 తేదీల్లో అధ్యాపక వికాస కార్యక్రమం



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి:హైదరాబాదు లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో 'ఉన్నత విద్యలో మూల్యాంకనం' అంశంపై రెండు రోజుల అధ్యాపక వికాస కార్యక్రమం (ఎఫ్‌డీపీ)ను ఈ నెల 13, 14 తేదీల్లో నిర్వహించనున్నట్లు మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఇంటెన్సివ్, ఆచరణాత్మక కార్యక్రమం ద్వారా అన్ని విభాగాలకు చెందిన అధ్యాపకులకు ఫలితాల ఆధారిత మూల్యాంకన పద్ధతులను రూపొందించడం, అమలు చేయడంలో అవసరమైన నైపుణ్యాలను అందించడమే లక్ష్యంగా ఉందని పేర్కొన్నారు. కృత్రిమ మేధస్సు (ఏఐ), హైబ్రిడ్ అభ్యాస వాతావరణాల నేపథ్యంలో ఉన్న సవాళ్లను దృష్టిలో ఉంచుకొని, విమర్శనాత్మక ఆలోచన, ప్రామాణికత, అర్థవంతమైన విద్యార్థుల అభ్యాసాన్ని ప్రోత్సహించే భవిష్యత్‌కు అనుకూలమైన మూల్యాంకన వ్యూహాలపై ఈ కార్యక్రమం దృష్టి సారించనుంది. రూబ్రిక్ అభివృద్ధి, మూల్యాంకన రూపకల్పన, డిజిటల్ సాధనాల వినియోగంపై ముఖాముఖి సెషన్లతో పాటు ప్రాయోగిక శిక్షణను ఈ ఎఫ్‌డీపీ అందించనుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి బెంగళూరులోని క్రైస్ట్ డీమ్డ్ విశ్వవిద్యాలయం సోషియాలజీ, సోషల్ వర్క్ విభాగాధిపతి డాక్టర్ సుపర్ణ మజుందార్ కర్, గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (బెంగళూరు ప్రాంగణం) ఇన్‌ఛార్జ్ డైరెక్టర్ డాక్టర్ శ్వేతా ముఖర్జీ ప్రధాన వక్తలుగా వ్యవహరించనున్నారని వెల్లడించారు. కార్యక్రమం ముగిసే సరికి పాల్గొన్న అధ్యాపకులు కోర్సు అభ్యాస ఫలితాలకు అనుసంధానమైన నిర్మాణాత్మక, సంగ్రహణాత్మక, ప్రామాణిక మూల్యాంకనాలపై ఆచరణాత్మక అవగాహనను పొందుతారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదంలో గాయపడిన చిన్నారిని పరామర్శించిన బీజేపీ నాయకులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం వెంకటేశ్వర నగర్ 248 డివిజన్ ప్రగతి నగర్ పరిధిలో ట్రాన్స్‌ఫార్మర్ కింద జరిగిన ప్రమాదంలో కరెంట్ షార్ట్ సర్క్యూట్‌కు గురై తీవ్రంగా గాయపడిన చిన్న బాలుడు ప్రస్తుతం కూకట్‌పల్లిలోని అంకుర హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటన మూడు రోజుల క్రితం చోటు చేసుకుంది.
ఈ విషయం తెలుసుకున్న బీజేపీ నాయకులు మంగళవారం అంకుర హాస్పిటల్‌కు చేరుకుని బాలుడిని పరామర్శించారు. బీజేపీ అధ్యక్షులు బాలు

### తక్షణ సహాయం అందించకపోతే ధర్నా

యాదవ్ బాలుడి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. బాలుడు ప్రస్తుతం అత్యంత క్రిటికల్ పరిస్థితిలో ఉన్నట్లు వైద్యులు తెలిపారు.
ఈ ఘటనపై ఇప్పటికీ విద్యుత్ శాఖ అధికారులు స్పందించకపోవడంపై బీజేపీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత ఏ.డి అధికారికి ఫోన్ చేసి, బాలుడికి తక్షణ వైద్య, ఆర్థిక సహాయం అందించకపోతే ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే ఈ ఘటనను పూర్తిగా విస్మరించారని వారు ఆరోపించారు.
ఈరోజు రాత్రికే బాలుడికి అత్యవసర శస్త్రచికిత్స అవసరమని డాక్టర్లు సూచించగా, ఆపరేషన్ ఖర్చులకు అవసరమైన నిధులు లేని పరిస్థితిలో బాలుడి తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించకపోతే ఈ అంశాన్ని బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లి, అవసరమైతే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని బీజేపీ నాయకులు స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు పర్వతల యాదవ్, రాష్ట్ర బీజేవైఎం నాయకులు సాయికుమార్, ఓబీసీ అధ్యక్షులు మురళీకృష్ణ, చందు, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు సంపూర్ణ రాజ్యాధికారం రావాలి

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : జనాభాలో 90 శాతం ఉన్న బలహీన వర్గాలకు సంపూర్ణ రాజ్యాధికారం దక్కాలని తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు మంగళవారం బషీర్ బాబు ప్రెస్ క్లబ్ లో బీసీ ఐక్యవేదిక అధ్యక్షుడు పాండు యాదవ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీసీ నేత కోల జనార్ధన్, బీసీ జేఏసీ కో చైర్మన్ గుజ్జ కృష్ణ, ఆళ్ల రామకృష్ణ, పర్వతనేని సతీష్, ప్రధాన కార్యదర్శి సుధాకర్ ముదిరాజ్, అరుణ్, బోయ గోపీలతో కలిసి ఆయన మాట్లాడారు. 78 సంవత్సరాల స్వాతంత్ర్య దేశంలో ఆరు శాతం ఉన్న అగ్రకులాలే పాలిస్తున్నాయని తెలిపారు. రాష్ట్రంలో 36 ఏళ్లు రెడ్లు, 16 ఏండ్లు కమ్మ, 14 1/2 ఏండ్లు బ్రాహ్మణులు పాలించినట్లు తెలిపారు. వీరి పాలనలో బీసీలు ఘోరంగా దగాపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని పార్టీలు అగ్రకులాల చేతుల్లోనే ఉండడంతో బీసీలు



బిచ్చగాడు గా మారారని చెప్పారు. 42 శాతం రిజర్వేషన్ల పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను తీవ్రంగా మోసగించిందని అన్నారు. ఉన్నత విద్య ఫీజు రియంబర్స్మెంట్ చట్టసభల్లో రిజర్వేషన్లను పూర్తిగా ఈ ప్రభుత్వాలు తుంగలో తొక్కి ప్రయత్నాలు చేస్తున్నాయని సూచించారు. బీసీ ఎస్సీ ఎస్టీల సమస్యలు పరిష్కారానికి ఏకైక మార్గం సంపూర్ణ రాజ్యాధికారమేనని ఆయన గుర్తు చేశారు. 2029లో రాష్ట్రంలో బీసీల రాజ్యాధికారం స్థాపించేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

## మాదాపూర్ పీఎస్‌పై ఏసీబీ దాడులు....

### లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డ ఎస్ఐ వినయ్

మాదాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఎస్సై వినయ్ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు.ఏసీబీ అధికారుల వివరాల ప్రకారం, మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ వ్యక్తి చీటింగ్ కేసులో అరెస్టయ్యాడు. అతనిని జైలు నుంచి తప్పించేందుకు ఎస్సై వినయ్ రూ.50 వేల లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.ఈ క్రమంలో బాధితుడి తరపున వచ్చిన వ్యక్తుల నుంచి రూ.50 వేల లంచం స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు ఆకస్మికంగా దాడి చేసి ఎస్సై వినయ్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.అధికారులు అతనిని అదుపులోకి తీసుకుని, లంచంగా తీసుకున్న నగదును సీజ్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## రంజాన్ మాసం ప్రారంభమవుతున్నందున సౌకర్యాలు కల్పించాలి : బీఆర్ఎస్ నేత అమీనుద్దీన్

### మౌలాలిలో సీసీ రోడ్ల పనులు ప్రారంభించాలి

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో రోడ్లు అధ్వాన్నంగా మారడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యల పరిష్కారానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రతిపాదించిన సీసీ రోడ్లను త్వరితగతిన మంజూరు చేసి, ఈ పనులు వెంటనే ప్రారంభించాలని బీఆర్ఎస్ గ్రేటర్ కమిటీ మాజీ కార్యదర్శి అమీనుద్దీన్ కోరారు. మంగళవారం ఆయన, మౌలాలి డివిజన్ నాయకులతో కలిసి, మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం అమీనుద్దీన్ మాట్లాడుతూ, మౌలాలి డివిజన్ పరిధిలోని ప్రగతినగర్, షఫీనగర్, గణేష్ నగర్, న్యూ మారు తీనగర్, పీబీకాలనీలలో గతంలోనే మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సీసీ రోడ్లను ప్రతిపాదించారని, ఆ పనులను శాంక్షన్ ఇచ్చి వెంటనే ప్రారంభించాలన్నారు. ఈ నెల 19 వ తేదీన రంజాన్ మాసం ప్రారంభమవుతుందని ముస్లింలు ప్రత్యేక ప్రార్ధనలు వెళ్ళే మజీదుల వద్ద మౌలిక సౌకర్యాలు మెరుగు పరచాలని, ముఖ్యంగా శానిటేషన్, నీటి వసతి, విద్యుత్ సౌకర్యాలు కల్పనతో పాటుగా మౌలిక సదు పాయాల కల్పనకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఆర్టీసీ కాలనీ మెయిన్ రోడ్డు మరమ్మత్తులు చేపట్టడం తో పాటు, ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి సహకారంతో మంజూరైన ఎస్ఎన్ డీపీ నిధులతో హనుమాన్ నగర్



సెకండ్ బస్ స్టాప్ వద్ద చేపట్టిన బాక్స్ డ్రైనేజీ పనులను త్వరగా పూర్తి చేయా లని అమీనుద్దీన్, జోనల్ కమిషనర్ ను కోరారు. ఈ కార్య క్రమంలో బీఆర్ఎస్ నాయకులు గౌలీకర్ దినేష్, నవాబ్ తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD**
O.S.No.263 of 2026
Between:
Smt. Vemulapally Rajani & 2 Ors ...Plaintiffs
AND
The Mandal Revenue Officer & Anr. ...Defendants
To
All Concerned
Please take notice that the Plaintiffs herein has filed a suit for declaration of legal heirs of Late V. Parameshwara Rao, against Defendants praying to be declared as legal heirs of Late V. Parameshwara Rao, and the same is posted for your appearance. You are hereby directed to appear in person or through your counsel on 06.03.2026 at 10.30 A.M before the Hon'ble V Junior Civil Judge, City Civil Court At Hyderabad failing which the case will be decided in your absence.
By the order of the Court
**B.RAVI SHANKER**
Advocate
305c, Pancom Business Centre, Ameerpet X Roads, Hyderabad

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే కృష్ణారావు

## వివినగర్ కమ్యునిటీహాల్ మొదటి అంతస్తు కాలనీ సభ్యులకు అందచేసిన సబిహాబేగం



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాలతో అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహాబేగం శ్రీ వివేకానంద నగర్ కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు మొత్తం వివినగర్ కాలనీ అవసరాలకు ఉపయోగించుకునేందుకు వివినగర్ సంక్షేమ సంఘం కార్యవర్గం సమక్షంలో అధ్యక్షుడు బొల్లు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి చెవ్వూరి మధుసూదన్‌రావులకు మొదటి అంతస్తు తాలం అందజేయడం జరిగింది. ఇచ్చిన మటా నెరవేర్చినందుకు శ్రీ వివేకానంద నగర్ కాలనీ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. తదుపరి కార్పొరేటర్‌గా సబిహాగౌసుద్దన్ 10 సంవత్సరాలుగా సేవలందించినందుకు వివినగర్ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తూ పుష్పగుచ్చం అందజేసి సాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వివేకానంద నగర్ కాలనీ అధ్యక్షుడు బొల్లు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి చెవ్వూరి మధుసూదన్‌రావు, చైర్మన్ తుంగం శ్రీనివాసరావు, కన్వీనర్ రోనంకి జగన్నాథం, కమిటీ సభ్యులు పిల్లి తిరుపతి, బండారు ప్రసన్నాంజనేయులు, గుత్తికొండ రామకృష్ణ, సిమ్మ షణ్ముఖరావు, సుందర శేషారావు, సనపల ప్రసాదరావు, దీవి ప్రభాకర్, ఆవుల ఆంజనేయులు, గోనుగుంట్ల సబ్బయ్య చౌదరి, పేర బోయిన వీరాంజనేయులు, చిలకల చంద్రశేఖర్, తుంగం రామారావు, యాంద్ర సింహాద్రి, వంగా వెంకట సూర్యనారాయణ, సనపల ఆదినారాయణ, పైడి హరి నారాయణ, పి.సత్య పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీవీఆర్‌ఎటిలో సి.ఎస్.ఐ ఏఐ100కె శిక్షణా కార్యక్రమం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ – ఏఐ)తో పాటు అభివృద్ధి చెందుతున్న ఆధునిక సాంకేతికతలు నేటి సాంకేతిక ప్రపంచంలో కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో, విద్యార్థులను భవిష్యత్ సవాళ్లకు సిద్ధం చేయాలనే లక్ష్యంతో బీవీఆర్‌ఎటి హైదరాబాద్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఫర్ ఉమెన్, కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ చాప్టర్ సహకారంతో సిఎస్ఐ ఏఐ100కె అనే ప్రతిష్టాత్మక అవగాహన, శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో కృత్రిమ మేధస్సుపై అవగాహన పెంపొందించడమే కాకుండా, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలు అభివృద్ధి చేసుకునేలా మార్గనిర్దేశం చేయడం జరిగింది. ఆధునిక టెక్నాలజీల ప్రాముఖ్యత, వాటి వినియోగం, భవిష్యత్ అవకాశాలపై నిపుణులు విద్యార్థులకు విస్తృత అవగాహన కల్పించారు. సిఎస్ఐ ఏఐ100కె కార్యక్రమం విద్యార్థులను సాంకేతికంగా బలమైనవారిగా తీర్చిదిద్దే దిశగా ఒక కీలకమైన అడుగుగా నిలిచిందని కళాశాల యాజమాన్యం పేర్కొంది. ఈ కార్యక్రమంలో సిఎస్ఐ ఏఐ100కె కన్వీనర్ డా. కల్యాణ్ కుమార్ సర్వేపల్లి ముఖ్య వక్తగా పాల్గొని, ఇన్ఫోసిస్ సంస్థలో డేటా అనలిటిక్స్, ఏఐ, ఎం ఎల్ విభాగంలో ప్రధాన కన్సల్టెంట్‌గా తనకు ఉన్న విస్తృత పరిశ్రమ అనుభవాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. తన ప్రసంగంలో కృత్రిమ మేధస్సు (ఏఐ) ప్రాధాన్యత, దాని వాస్తవ ప్రపంచ వినియోగాలు, అలాగే భవిష్యత్తులో ఏఐ ఆధారిత సాంకేతికతలు పరిశ్రమలపై చూపబోయే ప్రభావాన్ని విశదీకరించారు. వనరుల వ్యక్తిగా పాల్గొన్న దాదా బాషా ఏఐ నేర్చుకునే విధానాలు, అవసరమైన నైపుణ్యాలు, అలాగే ప్రాజెక్ట్ ఆధారిత






అభ్యాసం (ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్) యొక్క ప్రాముఖ్యతపై విద్యార్థులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. అలాగే సిఎస్ఐ హైదరాబాద్ ఇమిడియేట్ పాస్ట్ చైర్మన్ సి. సుధాకర్ మాట్లాడుతూ పరిశ్రమ, విద్యా సంస్థల మధ్య సమన్వయం ఎంత అవసరమో వివరించారు. విద్యార్థులు తమ విద్యా దశలోనే పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా సిద్ధమవ్వాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.వి.ఎన్. సునీత మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులకు కేవలం సాంకేతిక జ్ఞానం మాత్రమే కాకుండా, భవిష్యత్ వృత్తి జీవితానికి అవసరమైన సరైన దృక్పథాన్ని కూడా అందిస్తాయని తెలిపారు. పరిశ్రమ నిపుణుల మార్గనిర్దేశం ద్వారా విద్యార్థులు తమ నైపుణ్యాలను మరింత మెరుగుపరుచుకునే అవకాశాలు లభిస్తాయని ప్రశంసించారు. అలాగే, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డా. అరుణ రావు మాట్లాడుతూ, ఏఐ, మెషిన్ లెర్నింగ్ వంటి ఆధునిక రంగాల్లో విద్యార్థులు ముందంజలో నిలవాలంటే ఇటువంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో పరిశోధనాత్మక ఆలోచనలు, నవీనతను ప్రోత్సహించిందని ఆమె అభినందించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు కృత్రిమ మేధస్సు మౌలికాంశాలు, మెషిన్ లెర్నింగ్, జనరేటివ్ ఏఐ, పరిశ్రమలలో ఏఐ యొక్క వాస్తవ వినియోగాలు, బాధ్యతాయుత కృత్రిమ మేధస్సు ఆచరణలు, అలాగే ఏఐ రంగంలో ఉన్న వివిధ వృత్తి అవకాశాలపై సమగ్ర అవగాహన పొందారు. పరిశ్రమ నిపుణులు, అకాడమిక్ నాయకులు తమ ప్రత్యక్ష అనుభవాలను విద్యార్థులతో పంచుకోవడంతో ఈ శిక్షణ కార్యక్రమం మరింత ప్రభావవంతంగా మారిందని కళాశాల ప్రతినిధులు తెలిపారు.

# సురభి కాలనీ ప్రభుత్వ పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ సురభి కాలనీలోని స్థానిక పేద కుటుంబాల విద్యార్థులు చదువుకు దూరం కాకూడదనే సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డు మాజీ చైర్‌పర్సన్ రాగం సుజాత నాగేందర్ యాదవ్ స్వంత ఖర్చులతో నిర్మాణం చేపట్టారు. ఈ మేరకు ఎంపీపీ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.. పాఠశాల బృందం ఆహ్వానం మేరకు శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల భవిష్యత్తు కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివని పాఠశాల బృందం కొనియాడింది. భవిష్యత్తులో ఆయన రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం కార్పొరేటర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ



కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి భవిష్యత్తులో గొప్ప స్థానాన్ని అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పాండురంగా రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శ్రీకళ, మాజీ ఎస్ఎంసీ చైర్మన్ బస్వరాజ్, ఆశ్రఫ్, మౌనిక, మల్లికాంబ, మహేశ్వరి, మాధవి, పూజిత, విజయ, వనిత, చముండేశ్వరి, రాధిక తదితరులు పాల్గొన్నారు.


# సమస్యల వలయంలో ప్రజలు

- ప్రారంభోత్సవ జోష్ లో ప్రజా ప్రతినిధులు
- సరిపడా ఉపాధ్యాయులు లేక విద్యార్థుల అవస్థలు
- హస్తినాపురం డివిజన్ బిజెపి అధ్యక్షులు ఎరుకల మల్లేష్ గౌడ్




కర్మ న్ ఘాట్,మేజర్ న్యూస్ : ఎల్బీనగర్ నియోజకవర్గంలో అత్యంత కీలకమైన డివిజన్లలో ఒకటైన హస్తినాపురం, ప్రస్తుతం అనేక మౌలిక సదుపాయాల సమస్యలతో సతమతమవుతుందని హస్తినాపురం డివిజన్ బిజెపి అధ్యక్షులు ఎరుకుల మల్లేష్ గౌడ్ అన్నారు. అభివృద్ధి మాట దేవుడెరుగు, కనీస అవసరాల కోసం కూడా ఇక్కడి ప్రజలు పోరాడాల్సిన పరిస్థితి నెలకొంది. కనీస విద్యా వైద్యం అందక హస్తినాపురం డివిజన్ పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. జిహెచ్ఎంసి నిధులతో నిర్మాణం చేపట్టిన భవనాలు నిరుపయోగంగా మారి పోకిరీలు మద్యం సేవించే అడ్డాలుగా మారాయన్నారు. ప్రజాధనం దుర్వినియోగం చేసే విధంగా మంగళవారం అట్టహాసంగా మంత్రి చేతుల మీదుగా నూతన భవనాలకు శంకుస్థాపన చేయడం ఎంతవరకు సబబాని ప్రశ్నించారు. నందనవనం ప్రభుత్వ పాఠశాలలో బోధన సిబ్బంది సరిపడా లేక సరైన విద్య సకాలంలో అందక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బోధన సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు . గతంలో హస్తినాపురం డివిజన్ కు కేటాయించిన అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ స్థానిక ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యంతో గత ఆరు సంవత్సరాలుగా మీర్పేటలో నిర్వహించడం వలన ఇక్కడి పేద మధ్యతరగతి ప్రజలు సరైన వైద్యం అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు కాలనీల్లో పర్యటించి సమస్యలను స్వయంగా తెలుసుకోని పరిష్కరించాలని కోరారు.

## మేయర్, డిప్యూటీ మేయర్‌లకు ఎమ్మెల్యే గాంధీ అభినందనలు



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ సురభి కాలనీలోని స్థానిక పేద కుటుంబాల విద్యార్థులు చదువుకు దూరం కాకూడదనే సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డు మా జీహెచ్ఎంసీ ప్రస్తుత పాలకమండలి పదవీకాలం మంగళవారంతో ముగిసిన సందర్భంగా, ఐదు సంవత్సరాల పాటు విజయవంతం గా బాధ్యతలు నిర్వహించిన మేయర్ గద్వాల విజయలక్ష్మి , డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డిలను జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఎమ్మెల్యే గాంధీ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నగర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, మౌలిక వసతుల పురోగతిలో వారి నాయకత్వం విశేషమని ప్రశంసించారు. వారి పదవీకాలంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు నగరానికి మరింత పురోగతి తీసుకువచ్చిందని తెలిపారు.

## మదీనాగూడలోని నారాయణ స్కూల్‌లో అగ్నిప్రమాదం



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : మదీనాగూడ లో ఉన్న నారాయణ పాఠశాల భవనంలో మంగళవారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనతో పాఠశాల పరిసరాల్లో ఒక్కసారిగా కలకలం రేగింది. బిల్డింగ్ లోని సెల్లార్ లో మంటలు ఎగిసిపడ్డాయి. బిల్డింగ్ మొత్తం దట్టమైన పొగ కమ్మేయడంతో విద్యార్థులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. పాఠశాల భవనంలోని సెల్లార్‌లో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో పాటు దట్టమైన నల్లటి పొగలు భవనం మొత్తాన్ని కమ్మేశాయి. ఇది గమనించిన పాఠశాల సిబ్బంది వెంటనే అప్రమత్తమయ్యారు. తరగతి గదుల్లో ఉన్న విద్యార్థులందరినీ ఉపాధ్యాయులు, సిబ్బంది అత్యంత వేగంగా భవనం వెనుక వైపు నుంచి సురక్షితంగా బయటకు తరలించారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గం సమగ్ర అభివృద్ధే నా ప్రధాన లక్ష్యం

**మియాపూర్,హాఫీజ్ పెట్ డివిజన్‌లలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన పాల్గొన్న కార్పొరేటర్లు**





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రగతి ఎనక్లేవ్,ఎఫ్ సి ఐ కాలనీ,స్టాలిన్ నగర్,ఏఎస్ రాజు నగర్,జయప్రకాష్ నారాయణ్ నగర్,కృష్ణ సాయి ఎనక్లేవ్,హెచ్ ఏం టి స్వర్ణపురి కాలనీ, మక్తా మహబూబ్ పెట్ విలేజ్,బీకే ఎనక్లేవ్ కాలనీలలో రూ. 4 కోట్ల 83 లక్షల 50 వేల రూపాయలతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం,వరద నీటి కాలువ నిర్మాణ పనులకు,,ఓపెన్ జిమ్ ఏర్పాటు పనులకు అదేవిధంగా హాఫీజ్ పెట్ డివిజన్ లో రూ.8 కోట్ల 32 లక్షల 80 వేల రూపాయలతో డివిజన్ పరిధిలోని హుడా కాలనీ, గంగారాం,మదీనగూడ, ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీ,మురళీధర్ సొసైటీ, ఆర్టీసీ కాలనీ,శాంతి నగర్, వినాయక నగర్, వైశాలి నగర్, మైత్రి నగర్ ఫేస్ 1,గెజిటెడ్ ఆఫీసర్స్ కాలనీ, శారద నగర్,యూత్ కాలనీ, సాయి నగర్,మాధవ నగర్,జనప్రియ నగర్ ఫేస్ ఫేస్1, ఫేస్ 2 కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం,భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులకు, పైప్ లైన్ నిర్మాణం, వరద నీటి కాలువ నిర్మాణ పనులకు,కమ్యూనిటీ హాల్ నిర్మాణం, ఓపెన్ జిమ్ ఏర్పాటు పనులకు ఎమ్మెల్యే గాంధీ మంగళవారం కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్,జగదీశ్వర్ గౌడ్ లతో కలిసి శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని డివిజన్ ల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 12న జాతీయ సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

**తెలంగాణ ఆటో, ప్రైవేట్ మోటార్ డ్రైవర్స్ ? వర్కర్స్ యూనియన్స్ జేఏసీ కన్వీనర్ బి. వెంకటేశం**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కార్మికుల నడ్డివిరిచే దుర్మార్గమైన నాలుగు లేబర్ కోడ్లతోపాటు విధ్వంసకరమైన నూతన మోటారు వాహన చట్టాన్ని వెంటనే రద్దు చేయాలనీ ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, తెలంగాణ ఆటో, ప్రైవేట్ మోటార్ డ్రైవర్స్ ? వర్కర్స్ యూనియన్స్ జేఏసీ కన్వీనర్ బి. వెంకటేశం డిమాండ్ చేసారు. మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం, పెద్ద కార్పొరేట్ సంస్థలకు అప్పగించే లక్ష్యంతో నాలుగు లేబర్ కోడ్లు, రోడ్డు భద్రతా బిల్లును తీసుకువచ్చిందని ఆరోపించారు. హైదరాబాద్, హిమాయత్ నగర్, సత్యనారాయణ రెడ్డి భవన్ లో తెలంగాణ ఆటో, ప్రైవేట్ మోటార్ డ్రైవర్స్ ? వర్కర్స్ యూనియన్స్ జేఏసీ నిర్వహించిన విలేఖరుల సమావేశంలో బి. వెంకటేశం మాట్లాడుతూ నూతన మోటారు వాహన చట్టం విధానాలు నిజమైన కారణాలను పరిష్కరించకుండా భారీ జరిమానాలను పెంచడం, ఈ ఎంవీ చట్టంలోని లొసుగులను ఆధారంగా చేసుకొని ఆర్టిఏ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు వేదిస్తారని అన్నారు. విపరీతమైన చల్లాన్లను రవాణారంగా కార్మికులు ఎదుర్కొంటున్నారని, రోడ్డు రవాణా రంగాన్ని నాశనం చేస్తున్న ఈ నూతన వెహికిల్ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర కార్మిక సంఘాలు ఈ నెల 12న నిర్వహించే జాతీయ సార్వత్రిక సమ్మె ను ఆటో, ప్రైవేట్ మోటార్ డ్రైవర్స్ ? వర్కర్స్ యూనియన్స్ జేఏసీ పూర్తి మద్దతు తెలుపుతుందని చెప్పారు. ఈ సమ్మెలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆటో, ప్రైవేట్ మోటార్ డ్రైవర్స్ పాల్గొని రాష్ట్ర బంద్ ను పాటిస్తారని తెలిపారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ నెల 12న రాష్ట్రంలో ఆటో, రవాణారంగా కార్మికులు బంద్ పాటించి జాతీయ సార్వత్రిక సమ్మె ను విజయవంతం చేయాలనీ బి. వెంకటేశం పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జేఏసీ కో కన్వీనర్ లు పి. యాదగిరి (టి.ఎన్.టి.యు.సి), సత్తి రెడ్డి (టి.ఏ.డి.ఎస్), అమానుల్లా ఖాన్ (ఐ.ఎల్.డబ్ల్యూ.ఎఫ్), ఏంఏ. సలీమ్ (తెలంగాణ జాగృతి) ఏఐటీయూసీ ఆటో డ్రైవర్స్ యూనియన్ నేతలు ఎస్. అశోక్, సిహెచ్. జంగయ్య, నరసింహ, శ్రీనివాస్, కొంరెల్లి బాబు, ఏం. కృష్ణ, తిరుమలేశా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కుల పరిరక్షణకు 12న జాతీయ సమ్మె

**- కూకట్‌పల్లిలో సీఐటీయూ కరపత్రాల ప్రచారం**


**- స్వచ్ఛందంగా కదిలిరావాలని పిలుపు**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తూ తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12న జరగనున్న జాతీయ సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ పిలుపునిస్తోంది.ఈ నేపథ్యంలో మంగళవారం కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని మూసాపేట్, వై జంక్షన్, ప్రశాంతి నగర్ ప్రాంతాల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐటీయూ కార్యదర్శి సబియా మాట్లాడుతూ, నాలుగు లేబర్ కోడ్‌ల ద్వారా కార్మికుల హక్కులను హరించే కుట్రను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. ఈ కోడ్‌లు అమల్లోకి వస్తే ఉద్యోగ భద్రత పూర్తిగా దెబ్బతిని, పని గంటలు పెరిగి, వేతనాలు తగ్గే ప్రమాదం ఉందన్నారు. అలాగే కార్మిక సంఘాల హక్కులు, సమ్మె చేసే స్వేచ్ఛను కూడా ఈ చట్టాల ద్వారా కాలరాస్తున్నారని ఆరోపించారు.

ప్రత్యేకంగా ఆశా, అంగన్‌వాడీ, మిడ్‌డే మిల్ వర్కర్లు వంటి స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించకుండా ప్రభుత్వం వివక్ష చూపుతోందని, కనీస వేతనం, సామాజిక భద్రత, పెన్షన్ వంటి మౌలిక హక్కులను కూడా నిరాకరిస్తూ దోపిడీ చేస్తోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల ఐక్యతతోనే ఈ ప్రజావ్యతిరేక విధానాలకు గట్టి సమాధానం ఇవ్వగలమని పేర్కొన్నారు.ఈ సమ్మెలో ఆశా వర్కర్లు పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా పాల్గొని ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా తమ నిరసనను వ్యక్తం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, ఆశా వర్కర్లు మౌనిక, రాణి, లలిత, అనురాధ, సోమలత తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ వార్షికోత్సవ వేడుకల పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఫతేనగర్ డివిజన్‌లోని ప్రభాకర్ రెడ్డి నగర్‌లో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాధవరం ఎమ్మెల్యే కృష్ణారావు ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, సద్భావనలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. దేవాలయ అభివృద్ధికి తమవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.

ఈ వేడుకల్లో కార్పొరేటర్లు పండాల సతీష్ గౌడ్, ఆవుల రవీందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్, అంబటి శ్రీనివాస్, బిక్షపతి, కన్నయ్యతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లాస్య ఇన్ఫోటెక్ ఎండీ ఓరుగంటి వెంకటేశ్వర్లుకు విశ్వగురు ఇండియన్ ఐకాన్ అవార్డు




హైదరాబాద్, మేజర్ న్యూస్: విద్యా, ఉద్యోగ సామాజిక రంగాలలో విశిష్ట సేవలందిస్తూ తనదైన ముద్ర వేస్తున్న ప్రముఖ విద్యా సంస్థ లాస్య ఇన్ఫోటెక్ మేనేజింగ్ డైరెక్టర్ ఓరుగంటి వెంకటేశ్వర్లు గారికి విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకమైన స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ అవార్డు లభించింది. ఈ అవార్డును ముఖ్య అతిథిగా హాజరైన న్యాయమూర్తి జస్టిస్ మాధవిదేవి ఆయనకు ప్రదానం చేశారు. విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ అధినేత, ప్రముఖ అంతర్జాతీయ చిత్రకళాకారుడు డాక్టర్ రాంబాబు అధ్యక్షతన ఆదివారం రాత్రి బంజారాహిల్స్‌లోని ప్రసాద్ ఫిల్మ్ ల్యాబ్ లో ఈ ఘన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా వివిధ రంగాలలో సమాజానికి విశేష సేవలు అందిస్తూ ప్రతిభను కనబరిచిన 26 మంది ప్రముఖులను సత్కరించి అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఓరుగంటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, సేవా భావంతో పనిచేస్తూ ప్రతిభను ప్రదర్శిస్తున్న వ్యక్తులను గుర్తించి ప్రోత్సహించడం ఎంతో అభినందనీయమని పేర్కొంటూ విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ అధినేత డాక్టర్ రాంబాబు గారిని ప్రత్యేకంగా అభినందించారు. అలాగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులకు, పాల్గొన్న అతిథులకు మరియు మీడియా ప్రతినిధులకు ఆయన పత్రికాముఖంగా కృతజ్ఞతలు తెలిపారు.

# కన్నుల పండువగా శ్యామ్ బాబా రథయాత్ర



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : శ్రీ శ్యామ్ మందిర్ సేవా సమితి ఆధ్వర్యంలో శాంభ రథయాత్ర కన్నుల పండువగా జరిగింది. చార్మినార్ భాగ్యలక్ష్మి దేవాలయం నుండి కాచిగూడ శ్రీ శ్యామ్ మందిర్ వరకు నిర్వహించిన రెండవ శ్రీ శ్యామ్ బాబా రథయాత్రలో భక్తులు విశేషంగా పాల్గొన్నారు. ఈ రథ యాత్రలో తెలంగాణ అగర్వాల్ సమాజ్ అధ్యక్షులు అనిరుధ్ అగర్వాల్, శ్రీ శ్యామ్ మందిర్ సేవా సమితి కమిటీ అధ్యక్షుడు చంద్రకాంత్ డకోటియా, కార్యదర్శి, రథయాత్ర ఛైర్మన్ ఇంద్రకరణ్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.



# అల్లాపూర్ డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేసా : సబిహాగౌసుద్దీన్

- పది సంవత్సరాలు సేవ చేసినందుకు ఆనందంగా ఉంది
- ప్రజలమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పనులు పూర్తి చేసా
- సబిహాబేగంను ఘనంగా సన్మానించిన డివిజన్ ప్రజలు



అల్లాపూర్, మేజర్న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్‌లో కార్పొరేటర్‌గా పది సంవత్సరాలు నిరంతరం ప్రజలకు సేవలందించినందుకు చాలా ఆనందంగా ఉందని సబిహాగౌసుద్దీన్ అన్నారు. కార్పొరేటర్‌గా 10 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా డివిజన్ పరిధిలోని అన్ని బస్తీలు, కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు, వార్డు సభ్యులు, ఏరియా సభ సభ్యులు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు భారీగా పాల్గొని కార్పొరేటర్‌కు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాలనీ, బస్తీల సంక్షేమ సంఘం సభ్యులు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ప్రజలతో కలిసి పనిచేస్తూ బస్తీలు, కాలనీల అభివృద్ధికి నిరంతరం కృషి చేసారని కొనియాడారు. తమ ప్రాంతాల అభివృద్ధికి చేసిన సేవలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, రాబోయే ఎన్నికల్లో మళ్లీ కార్పొరేటర్‌గా సబిహాగౌసుద్దీన్‌ను గెలుపించుకుంటామని వెల్లడించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా తనను ఆదరిస్తూ, సహకరిస్తూ వచ్చిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేసారు. ప్రజలమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అల్లాపూర్ డివిజన్ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు లింగాల అయిలయ్య, కో-ఆర్డినేటర్ వీరారెడ్డి,



ప్రధాన కార్యదర్శి పిల్లి తిరుపతి, జాహిద్ షరీఫ్ బాబా, జ్ఞానేశ్వర్, బొల్లు శ్రీనివాసరావు, కృష్ణారావు, చాంద్ సాబ్, మోయిజ్, కమల్ వాసన్, టిఆర్ఎస్ రాజు, విష్ణు, కళ్యాణ్ నాయక్, రవీందర్ రెడ్డి, రోనంకి జగన్నాథం, రాము యాదవ్, అబ్దుల్ రజాక్, అబ్దుల్ హమీద్, మీర్జా, అస్లాం బేగ్, మల్లేశ్, శివ, యోగిరాజు, మహిళా అధ్యక్షురాలు పార్వతమ్మ, ముత్యాల దుర్గా, మన్నెమ్మ, లక్ష్మమ్మ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# 'ఈశ్వర సర్వేశ్వర' భక్తిగీత ఆవిష్కరణ




కొంపల్లి మేజర్ న్యూస్ : రాబోయే మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రూపొందించిన భక్తిగీతం 'ఈశ్వర సర్వేశ్వర'ను మంగళవారం బి.ఆర్.ఎస్. ఎల్.పీ. విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కే.పీ. వివేకానంద పెట్‌బషీరాబాద్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ భక్తిగీతం జగద్గిరిగుట్టలోని కేదార్నాథ్ ఆలయ శివ రుద్ర సాధువు మార్గదర్శకత్వంలో రూపొందించబడింది. ఈ గీతాన్ని సంతోష్ నిర్మించగా, మంకాల విష్ణు ఆలపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తిగీతాలు యువతను ఆధ్యాత్మిక మార్గంలో నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పుకు దోహదపడతాయని అన్నారు. శివభక్తులందరికీ ముందస్తుగా మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాధువు శిష్యులు హనుమంతు, వెంకటేష్, రమేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

### ఆల్విన్ కాలనీ సర్కిల్‌లో కూరగాయల మార్కెట్లకు నోటీసులు

**వ్యర్థాల నిర్వహణపై కఠిన ఆదేశాలు : డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి**



కూకట్‌పల్లి: నగర పరిశుభ్రతకు ప్రతి విక్రేత బాధ్యత వహించాలని, నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని ఆల్విన్ కాలనీ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి స్పష్టం చేశారు. ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని అన్ని డివిజన్‌లలో నిర్వహిస్తున్న వారపు కూరగాయల మార్కెట్లకు శుక్రవారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి నోటీసులు జారీ చేశారు. నోటీసుల్లో భాగంగా, కూరగాయల విక్రేతలు తప్పనిసరిగా డబ్బాలను ఏర్పాటు చేసుకోవాలని, అలాగే ప్రతి మార్కెట్‌కు ఒక శాట్ ఆటోను అనుసంధానం చేయాలని సూచించారు. మార్కెట్ ముగిసిన అనంతరం ఉత్పత్తి అయ్యే కూరగాయల వ్యర్థాలను రోడ్లపై పడేయకుండా, నేరుగా శాట్ ఆటోలలోనే వేయాలని ఆదేశించారు. ఈ నిబంధనలను ఉల్లంఘించి రోడ్లపై వ్యర్థాలను వేస్తే సంబంధిత కూరగాయల విక్రేతపై రూ.1000 జరిమానా విధిస్తామని డిప్యూటీ కమిషనర్ హెచ్చరించారు. సేకరించిన చెత్తను శాట్ ఆటోల ద్వారా సమీపంలోని ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌కు తరలించనున్నట్లు స్పష్టం చేశారు. ఈ చర్యల ద్వారా మార్కెట్ ప్రాంతాల్లో పరిశుభ్రతను మెరుగుపరచడంతో పాటు, రోడ్లపై చెత్త పేరుకుపోకుండా నియంత్రణ సాధించడమే లక్ష్యమని తెలిపారు.

# ఉద్యోగ ఓటర్లకు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ మున్సిపల్ ఎన్నికల పోలింగ్ లో ఓటు వేసేందుకు హైదరాబాద్ నుంచి జిల్లాలకు వెళ్లే ఆయా ప్రైవేట్ సంస్థల ఉద్యోగులకు, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు, ప్రభుత్వ ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని ఆర్టిఐ అండ్ హ్యూమన్ రైట్స్ యాక్టివిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు దారా మౌనిక, ప్రధాన కార్యదర్శి వెంకట్ నరసింహారెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్ లోని ఎన్నికల సంఘం కార్యాలయంలో వారు వినతిపత్రం అందజేశారు. ఓటు వేసేందుకు తమ తమ సొంత ప్రాంతాలకు వెళ్లే వారికి ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా టిఎస్ఆర్టిసి నుంచి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని కోరారు. వేతనంతో కూడిన సెలవు, ప్రయాణ సేవలు అందించినట్టయితే ఓటింగ్ శాతం మరింత పెరిగే అవకాశం ఉన్నదని వినతిపత్రంలో పేర్కొన్నారు. తమ విజ్ఞప్తిపై ఎన్నికల సంఘం సానుకూలంగా స్పందించినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అవగాహన కార్యక్రమం ఇన్చార్జి ఎ. సాయి ప్రసాద్ రావు, రాష్ట్ర కో- ఆర్డినేటర్ ఎ.సాయి వెంకట్రావు, రాష్ట్ర ఇన్చార్జి వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### దేశవ్యాప్తంగా కార్మికులకు వ్యతిరేకంగా తెచ్చిన చట్టాలను వెనక్కు తీసుకోవాలి : బీఆర్‌టీయూ రాష్ట్ర కార్మిక నాయకుడు, రవి

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన చట్టాలను వెంటనే వెనక్కు తీసుకోవాలని బీఆర్‌టీయూ రాష్ట్ర కార్మిక నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సోమవారం బాలానగర్ నర్సాపూర్ చౌరస్తాలో బీఆర్‌టీయూ ఆధ్వర్యంలో సీపీఐ, సీపీఎం, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ తదితర కార్మిక సంఘాల నాయకులు, కార్మికులతో కలిసి బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో సమ్మె విజయవంతానికి కార్మిక నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా అమల్లో ఉన్న 44 కార్మిక చట్టాలను 29కి తగ్గించి, వాటిని నాలుగు లేబర్ కోడ్‌లుగా విభజించేందుకు కేంద్ర ప్రభుత్వం నూతన జీవో తీసుకురావాలని ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఈ చట్టాలు అమలులోకి వస్తే కార్మికుల




హక్కులు తీవ్రంగా దెబ్బతింటాయని, ఉద్యోగ భద్రత పూర్తిగా నశించే ప్రమాదం ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగానే ఈ జాతీయ సమ్మె అత్యంత కీలకమని, ప్రతి కార్మికుడు బాధ్యతగా పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్మిక వర్గం ఐక్యంగా ముందుకు సాగితేనే తమ హక్కులను సాధించగలమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ తదితర కార్మిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి వార్షికోత్సవ వేడుకలు

గాజులరామారం మేజర్ న్యూస్ : గాజులారామారం 125వ డివిజన్ పరిధిలోని బల్లయ్య నగర్‌లో మంగళవారం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి 22వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బి.ఆర్.ఎస్. ఎల్.పీ. విప్, ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులతో కలిసి ఉత్సవ కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తి, సంప్రదాయాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల మనసులకు శాంతి, స్ఫూర్తిని అందిస్తాయని అన్నారు.



ప్రజల సంక్షేమం, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం తాను నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నాగేష్, సాయిలు, గోకుల్ ప్రసాద్, గంగయ్య, సునీల్ కుమార్ వర్మ, పార్వతి, శ్యామ్ సుందర్, చిన్న, గంగారాం పాల్గొన్నారు. అలాగే స్థానిక నాయకులు విజయ్ రామ్ రెడ్డి, కస్తూరి బాలరాజు, అడ్వకేట్ కమలాకర్, పరుష శ్రీనివాస్ యాదవ్, తెలంగాణ సాయి, నవాబ్ భాయ్, సుంకరి చందు, తారా సింగ్, శివ నాయక్, చందు గౌడ్, నవీన్, అసిఫ్, చిన్న చౌదరి, మక్సూద్ భాయ్, గుట్ట వేణు యాదవ్, బౌరంపేట శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



ఎల్బీనగర్ నియోజకవర్గంలో పర్యటించిన తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ దుద్దిళ్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారు శ్రీనివాస్ రెడ్డి....
**కర్మన్ ఘాట్ , మేజర్ న్యూస్....**

### చందానగర్ డివిజన్ అభివృద్ధికి కృషి చేసిన కార్పొరేటర్ దంపతులను...

# ఘనంగా సన్మానించిన సురక్ష ఎన్‌క్లేవ్ కాలనీ వాసులు





చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ డివిజన్‌లో స్థానిక సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తున్న కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డిలను మంగళవారం సురక్ష ఎన్‌క్లేవ్ కాలనీ వాసులు ఘనంగా సన్మానించారు. కాలనీలో గత ఐదు సంవత్సరాలుగా కొనసాగుతున్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించి అభివృద్ధి పనులకు కృషి చేసినందుకు కృతజ్ఞత గా కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.అనంతరం కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ కాలనీ వాసులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి ఎమ్మెల్యే అరికెపుడి గాంధీ సహకారంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. అత్యాధునిక డ్రైనేజీ పైప్‌లైన్ల ఏర్పాటు ద్వారా మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపామని, ప్రతి ఇంటికి స్వచ్ఛమైన మంచినీరు అందేలా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. కాలనీలో అంతర్గత రహదారులు సీసీ రోడ్లు మార్చి రాకపోకలను సులభతరం చేసినట్లు తెలిపారు.పదవి చేపట్టిన నాటి నుంచి ప్రజల అవసరాలకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని, కాలనీ అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు ప్రభుత్వం నుంచి జాప్యం లేకుండా మంజూరు చేయడంలో సహకరించిన ఎమ్మెల్యే అరికెపుడి గాంధీ కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సురక్ష ఎన్‌క్లేవ్ కాలనీ అధ్యక్షుడు రవి, జనరల్ సెక్రటరీ పోచయ్య, వైస్ ప్రెసిడెంట్ యుంగధర్ రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొండాపూర్‌లో రూ.700 కోట్ల భూ కబ్జా యత్నం విఫలం...

▶▶ 4 ఎకరాల చెరువును చదును చేసి ప్లాట్లుగా మార్చేందుకు యత్నం ▶▶ కబ్జాదారులపై కేసులు నమోదు చేసిన రెవెన్యూ అధికారులు

▶▶ చెరువు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తున్న హైడ్రా



కొండాపూర్,మేజర్ న్యూస్ : గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు హైడ్రా మరింత వేగం పెంచింది. నగరంలోని ఖరీదైన ప్రాంతం కొండాపూర్‌లో అక్రమంగా భారీ భూ కబ్జా యత్నాన్ని ఆక్రమించబడిన ప్రభుత్వ భూమిని హైడ్రా స్వాధీనం చేసుకుంది. ఈ భూమి విలువ సుమారు రూ.700 కోట్లుగా అధికారులు అంచనా వేశారు. శేరిలింగంపల్లి మున్సిపల్ కార్యాలయం నుంచి మదీనగూడ మార్గంలో ఉన్న జంగమోని కుంటకు చెందిన నాలుగు ఎకరాల స్థలాన్ని కొందరు కబ్జాదారులు మట్టితో పూడ్చేశారు. ఆ భూమిని ప్లాట్లు గా విభజించి అమ్మే ప్రయత్నం జరుగుతున్నట్లు ఫిర్యాదులు వచ్చాయి. రెవెన్యూ శాఖ కేసులు నమోదు చేయడంతో రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు స్పెషల్ ఆపరేషన్ నిర్వహించారు. కుంట చుట్టూ పూర్తిగా ఫెన్సింగ్ ఏర్పాటు చేసి భూమిని ప్రభుత్వ పరిరక్షణలోకి తీసుకున్నారు.చెరువులు, కుంటలు, పార్కులు, ప్రభుత్వ స్థలాలపై అక్రమాలు జరిగితే సహించేది లేదని హైడ్రా అధికారులు స్పష్టం చేశారు. నగరమంతా నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని వెల్లడించారు. ఎక్కడైనా కబ్జాలు గుర్తిస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు కూడా ప్రభుత్వ భూముల పరిరక్షణ లో భాగస్వాములు కావాలని కోరారు. అక్రమ నిర్మాణాలు లేదా ఆక్రమణలపై సమాచారం ఉంటే వెంటనే హైడ్రా కు ఫిర్యాదు చేయాలని సూచించారు. నగర భవిష్యత్తును కాపాడేందుకు ఈ చర్యలు కీలకమని అధికారులు పేర్కొన్నారు.

# సాహిత్యంలోబలంగా విన్పిస్తున్న ఓయూ యువ గళం!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : ఆధునిక తెలుగు సాహిత్యాన్ని బలంగా ప్రజలముందుకు తీసుకువెళ్ళేందుకు ఓయూ యువత భరోసాగా నిలుస్తుంది. రెండు రోజుల పాటు జరిగిన ఓయూ తెలుగు సాహిత్య మహాసభలు జరిగాయి.డిజిటల్ యుగంలో -పద్యకవిత్వం , సాహితీసృజన అంశాలపై చర్చలతో పాటు మేమెందుకు రాస్తున్నాం?,సమాజ సాహిత్య సంబంధాలుసోషల్‌మీడియా,సాహిత్య గమనం గమ్యం,-యువ రచయితల పాత్రపై స్ఫూర్తివంతమైన చర్చ జరిగింది.సీనియర్ రచయితల నుంచి మేం ఏం కోరుకుంటున్నాం, ఏఐ సందర్భంతో సృజన సంక్షోభం అంశాలపై సదస్సులు నిర్వహించారు.తెలుగు యువ రచయితల అనువాదాలు, తెలుగు ప్రచురణ రంగంపై చర్చ అనంతరం యువత తమ కవిత్వాన్ని విన్పించారు. యువ పరిశోధక విద్యార్థులు సమావేశాలను సమన్వయం చేసారు. సాహిత్యంలో పెద్ద మనుషులు కావాలని, సీనియర్ సాహితీకారులు యువతకు మార్గనిర్దేశనం చేయాలని యువ రచయితలు కోరారు. ఓయూ వీసీ ప్రొ.కుమార్ మొలుగరం, ఓయూ తెలుగు శాఖ అధ్యక్షులు ప్రొ.సాగి కమలాకరశర్మ, ప్రొ.జి.నరేశ్‌రెడ్డి ఓయూ రిజిస్ట్రార్, ప్రొ.చింతకింది కాశీం(సదస్సు డైరెక్టర్ )ఓయూ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ పాల్గొన్నారు నిర్వహణ కమిటీ-ప్రొ.కే.లావణ్య, డా.ఏలె విజయలక్ష్మి, డా.ఎస్.రఘు, డా.సంగిరమేశ్, డా.చంద్రయ్య, శివన్న, డా.ఇమ్మడి మహేందర్, , తీగల లావణ్య, పి.రాజీవ్ కుమార్ సదస్సులను సమన్వయం చేసారు. ప్రొ.వెలుదండ నిత్యానందరావు(వీసీ, సురవరం ప్రతాప్‌రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం), ప్రొ.సూర్యాధనుంజయ్(వీరనారి చాకలి ఐలమ్మ మహిళావిశ్వవిద్యాలయం), డా.ఏనుగు నర్సింహారెడ్డి (తెలంగాణభాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్),డా.నందిని సిధారెడ్డి (తెలంగాణసాహిత్య అకాడమీ పూర్వ అధ్యక్షులు) , డా.బాలాచారి(తెలంగాణసాహిత్య అకాడమీ కార్యదర్శి),ప్రజాగాయని విమలక్కకుప్పిలి పద్మ అతిథులుగా పాల్గొన్నారు. పాల్గొన్నారు. దండు వెంకట్రావ్,పి.రాజీవ్‌కుమార్,ప్రసాద్‌సూరి,నీలాల శరణ్య,సౌజన్య,చేతన్,ధరణిసుంక, బాలు అగ్నివేశ్,చేవె ళ్ళ యాదగిరి,శ్రీశైలంతో పాటు వివిధ యూనివర్సిటీలు, కళాశాలల తెలుగు శాఖ ఉపాధ్యాయవర్గం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

### సెవెన్ హిల్స్ కాలనీలో వారపు కూరగాయల మార్కెట్ పరిశీలించిన సర్కిల్ డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి

రాత్రి వ్యర్థాల సేకరణకు చర్యలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని సెవెన్ హిల్స్ కాలనీలో ప్రతి సోమవారం నిర్వహించబడుతున్న వారపు కూరగాయల మార్కెట్‌ను ఆల్విన్ కాలనీ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి పరిశీలించారు. మార్కెట్ నిర్వహణ నేపథ్యంలో ప్రతివారం భారీగా కూరగాయల వ్యర్థాలు ఉత్పన్నమవుతున్న కారణంగా, వాటి సక్రమ నిర్వహణకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. వచ్చే వారం నుంచి రాత్రి వేళల్లో కూరగాయల వ్యర్థాలను సేకరించే విధంగా ఒక ఆటోను కేటాయించాలని నిర్ణయించి, సంబంధిత సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ చర్యల ద్వారా మార్కెట్ పరిసరాల్లో పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఆల్విన్ కాలనీ డివిజన్ జయానగర్‌లోని ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో పేరుకుపోయిన చెత్తపై కూడా ప్రత్యేక దృష్టి సారించారు. డీఈ (ఎస్‌డబ్ల్యూఎం), ఏఈ (ఎస్‌డబ్ల్యూఎం)లతో కలిసి అక్కడి వ్యర్థాలను పూర్తిగా తొలగించి, పరిసర ప్రాంతాన్ని పరిశుభ్రం చేయించారు. ఈ చర్యలతో స్థానిక కాలనీవాసులు సంతృప్తి వ్యక్తం చేశారు.

### అడ్డగుట్ట కాలనీ అభివృద్ధికి నిరంతర కృషి అసోసియేషన్ అధ్యక్షుడు సుబ్బారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని వెస్ట్రన్ హిల్స్ అడ్డగుట్ట కాలనీ అభివృద్ధికి కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు సుబ్బారావు నిరంతరంగా కృషి చేస్తున్నారని స్థానికులు ప్రశంసిస్తున్నారు. కాలనీలో మౌలిక సదుపాయాల మెరుగుదలనే ప్రధాన లక్ష్యంగా తీసుకొని ఆయన ముందడుగు వేస్తున్నట్లు తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ , హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీనివాసరావు , జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి అడ్డగుట్ట కాలనీలో ఇటీవల శంకుస్థాపన చేసిన డ్రైనేజీ అభివృద్ధి పనులను సుబ్బారావు పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులతో వివరాలు తెలుసుకొని, నాణ్యత ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ, అడ్డగుట్ట కాలనీ సొసైటీ సమగ్ర అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, కాలనీవాసుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. డ్రైనేజీతో పాటు అన్ని అభివృద్ధి పనులను నిర్ణీత గడువులో, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని ఆయన అధికారులను కోరారు. అదేవిధంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ , కార్పొరేటర్ శ్రీనివాసరావు సహకారంతో అడ్డగుట్ట కాలనీ అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తామని సుబ్బారావు స్పష్టం చేశారు.


### ప్రధాని రాజీనామాకు యూత్ కాంగ్రెస్ నేతలు డిమాండ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : యూత్ కాంగ్రెస్ జాతీయ ఇన్చార్జ్ మనీష్ శర్మ పిలుపుమేరకు ఢిల్లీలోని ప్రధాని నివాసం ముట్టడికి నగరానికి చెందిన యూత్ కాంగ్రెస్ నేతలు తరలి వెళ్లారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ సూచన మేరకు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెక్కిడి శివారెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీ వెళ్లిన యూత్ కాంగ్రెస్ ఖైరతాబాద్ డిస్టిక్ జనరల్ సెక్రెటరీ అనీష్ గంగపుత్ర , ఇతర యూత్ కాంగ్రెస్ నేతలు ముట్టడిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జంతర్ మంతర్ లో ప్రధాని నివాస ముట్టడికి వెళ్తున్న యూత్ కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు అడ్డుకొనడంతో తోపులాట జరిగింది. రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రధాని రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేశారు. ఎఫ్ స్టీన్ ఫైల్స్ లో మోడీ పేరు రావడం పైన విచారణ జరిపించాలని అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తో జరిగిన వాణిజ్య ఒప్పందంలో ప్రధాని మోడీ రాజీ పడి దేశ ప్రయోజనాలను అమెరికాకు తాకట్టు పెట్టాడని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు యూత్ కాంగ్రెస్ నేతలను పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టులతో దేశ ప్రజలను ప్రధాని మోడీ మోసం చేయలేరని ఆయన హెచ్చరించారు.......

# ఒక్క క్షణం అజాగ్రత్త.. జీవితాంతం విషాదం

## నిర్లక్ష్యాన్ని వీడండి... నిబంధనలు పాటించండి: సైబరాబాద్ పోలీస్






గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : ప్రతి రోజు మీరు ఇంటి నుంచి బయటకు వెళ్లేటప్పుడు ఎవరో ఒకరు "జాగ్రత్తగా వెళ్లండి" అంటారు. ఆ మాటలో ప్రేమ ఉంది... ఆత్రం ఉంది... మీరు సురక్షితంగా తిరిగి రావాలనే ఆశ ఉంది. కానీ రోడ్డుపై ఒక చిన్న అజాగ్రత్త --- ఆ ఎదురుచూపును శాశ్వత విషాదంగా మార్చేస్తుంది.రోడ్డు ప్రమాదం అనేది కేవలం వార్తాపత్రికలోని ఒక శీర్షిక కాదు.అది ఒక తల్లి కన్నీరు... ఒక తండ్రి మౌనం... ఒక చిన్నారి నిస్సహాయ ఎదురు చూపు.రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ డీసీపీ--× శ్రీ రంజన్ రతన్ కుమార్ తెలిపారు.అధిక వేగం, మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్‌రూట్‌లో ప్రయాణించడం, హెల్మెట్ సీట్‌బెల్ట్ లేకపోవడం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వంటి కారణాల వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని హెచ్చరించారు."చిన్నపాటి అజాగ్రత్త కూడా ప్రాణనష్టానికి దారితీస్తుంది.మద్యం సేవించి వాహనం నడపడం ప్రాణాంతకం.అది మీ ప్రాణమే కాదు... ఇతరుల ప్రాణాలనూ ప్రమాదంలో నెడుతుంది." "కొద్దిదూరమే కదా... ఏమవుతుందిలే" అనే నిర్లక్ష్యం ఒక్క క్షణంలోనే జీవితాన్ని మార్చివేస్తుంది. గుర్తుంచుకోండి --- ప్రమాదం జరిగిన తర్వాత పశ్చాత్తాపం మాత్రమే మిగులుతుంది.




**1 .తప్పనిసరిగా పాటించవలసిన భద్రత సూచనలు:**

2 . ద్విచక్ర వాహనదారులు మరియు పిలియన్ రైడర్ హెల్మెట్ ధరించాలి

3 .నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలి

4 .వేగ పరిమితిని మించకూడదు

5 .మద్యం సేవించి వాహనం నడపకూడదు

6 .రాంగ్‌రూట్, సిగ్నల్ జంప్, ప్రమాదకర ఓవర్‌టేకింగ్ చేయరాదు

7 . డ్రైవింగ్ చేస్తూ మొబైల్ ఫోన్ ఉపయోగించరాదు

8 . మైనర్లు వాహనం నడపడం చట్టవిరుద్ధం

9 . లైసెన్స్, రిజిస్ట్రేషన్, బీమా, కాలుష్య నియంత్రణ పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలి 10 . లేన్ క్రమశిక్షణ పాటించాలి

**ఇవి పోలీసులు ఫైన్ వేస్తారనే భయంతో పాటించాల్సినవి కావు ..** ఇవి మీ ప్రాణాలను కాపాడే భద్రతా నియమాలు."రోడ్డుపై కొన్ని క్షణాల అజాగ్రత్త... మీ కుటుంబంతో పాటు మరొక కుటుంబాన్ని కూడా విషాదంలోకి నెడుతుంది." ట్రాఫిక్ ఉల్లంఘనలపై తనిఖీలు, చట్టపరమైన చర్యలు నిరంతరం కొనసాగుతాయి. ప్రతి వాహనదారుడు చిత్తశుద్ధితో నియమాలు పాటించాలని సైబరాబాద్ పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆలోచించండి... ఒక్క క్షణం అజాగ్రత్త... మీ జీవితాన్ని ఛిన్నాభిన్నం చేస్తుంది. జాగ్రత్తగా వాహనాలు నడపండి. ట్రాఫిక్ నిబంధనలు పాటించండి. ఎందుకంటే --- ప్రాణం అమూల్యం.

# ఎమ్మెల్యే వివేకానంద చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి

కొంపల్లి మేజర్ న్యూస్ : కిడ్నీ మార్పిడి చికిత్సకు బి.ఆర్.ఎస్.ఎల్.పీ. విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.4 లక్షల ఆర్థిక సహాయం మంజూరైంది. 128 చింతల్ డివిజన్ భగత్‌సింగ్ నగర్‌కు చెందిన రామలక్ష్మి తనయుడు రామ శ్రీహరి కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ, కిడ్నీ మార్పిడి చికిత్స కోసం ఆర్థిక సహాయం అందించాలని ఎమ్మెల్యేను సంప్రదించారు. బాధిత కుటుంబ పరిస్థితిని గమనించిన ఎమ్మెల్యే కె.పి. వివేకానంద వెంటనే స్పందించి, ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి తల్లికి రూ.2 లక్షలు, కుమారుడికి రూ.2 లక్షలు చొప్పున మొత్తం రూ.4 లక్షల సహాయాన్ని మంజూరు చేయించారు. మంజూరైన చెక్కులను మంగళవారం చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో స్థానిక కార్పొరేటర్ మహమ్మద్ రఫీక్ చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల శ్రేయస్సే ప్రధాన లక్ష్యమని, ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి



ఎమ్మెల్యే ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శేఖర్ రావు, సాంబయ్య, బసవరాజు, సామ్రాట్, బాధితుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో నీలోఫర్ చత్ ప్రారంభం

## ముఖ్య అతిథులుగా హాజరైన ఎంఎల్ఏ దానం, మేయర్ గద్వాల విజయ లక్ష్మి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్‌లో విశ్వసనీయమైన మరియు ప్రసిద్ధ ఆహార బ్రాండ్‌గా గుర్తింపు పొందిన నీలోఫర్, తన తాజా వంటకాల గమ్యస్థానంగా 'నీలోఫర్ చత్'ను బంజారాహిల్స్‌లోని రోడ్ నంబర్ 12 లో ఘనంగా ప్రారంభించింది. ఆకర్షణీయమైన రూఫ్‌టాప్ వేదికపై నిర్వహించిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికిఎమ్మెల్యే దానం నాగేందర్ , హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరు కాగా, ప్రముఖులు, ఆహార ప్రియులు, నీలోఫర్ అభిమానులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ, "నీలోఫర్ అంటే హైదరాబాద్‌కు నాణ్యతకు, స్థిరత్వానికి ప్రతీక. నీలోఫర్ చత్ ప్రారంభం ద్వారా ఒక వారసత్వ బ్రాండ్ ఎలా తన మూలాలను కాపాడుకుంటూనే కొత్త ఆవిష్కరణలకు దారితీస్తుందో చక్కగా చూపించింది" అని అన్నారు. హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి మాట్లాడుతూ, "హైదరాబాద్ వేగంగా ఫుడ్ క్యాపిటల్‌గా ఎదుగుతోంది. నీలోఫర్ చత్ వంటి ప్రీమియం శాకాహార కార్యక్రమాలు నగరానికి మరింత విలువను చేకూరుస్తున్నాయి. ఆధునిక శాకాహార డైనింగ్ కాన్సెప్ట్ అభినందనీయం" అని తెలిపారు. ఈ సందర్భంగా కేఫే నీలోఫర్ వ్యవస్థాపకులు మరియు చైర్మన్ అనుముల బాబు రావు మాట్లాడుతూ,"నీలోఫర్ చత్ మా ప్రయాణంలో సహజమైన విస్తరణ. నాణ్యత, నమ్మకం పట్ల మా కట్టుబాటుకు ఇది ప్రతిబింబం. హైదరాబాద్ ప్రజల హృదయాలకు దగ్గరైన నీలోఫర్ బ్రాండ్, ఈ కొత్త కాన్సెప్ట్ ద్వారా శాకాహార వంటకాలను మరింత ఉన్నత అనుభవంగా అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేఫే నీలోఫర్ మేనేజింగ్ డైరెక్టర్ అనుముల శశాంక్ తదితులు పాల్గొన్నారు.

## 'సురభి వారధి' ఆధ్వర్యంలో బియ్యం, దుస్తుల వితరణ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరికి చెందిన 'సురభి వారధి ఫౌండేషన్' సేవా సంస్థ ఛైర్మన్ డాక్టర్ ఎంబీఆర్ కామేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం రూ 4వేల విలువ గల 50 కిలోల బియ్యం, 24 జతల నూతన దుస్తులను పంపిణీ చేశారు. ఫలక్ నామా జూనియర్ కాలేజీ ఖాద్రీ చమాన్ రోడ్ సమీపంలోని వసతి గృహానికి అందజేశారు. నిరాశ్రయ హోమ్ ఇన్చార్జి సాజిదా ఆధ్వర్యం లో అక్కడ ఉంటున్న బాలికలకు నూతన దుస్తులు అందజేశామని కార్యక్రమ నిర్వాహ కుడు డాక్టర్ ఎంబీ ఆర్ కామేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సామాజిక సేవే 'సురభి వారధి ఫౌండేషన్' సేవా సంస్థ ఏకైక ధ్యేయమని స్పష్టం చేశారు. పేదలు, నిరాశ్రితులకు అండగా ఉంటూ గత కొద్దీ సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సేవా కార్యక్రమాలకు తమ స్వంత డబ్బులతో పాటుగా పలువురు దాతలు విరాళం అందజేస్తుంటారని చెప్పా రు. ప్రతి ఒక్కరూ తమ ఇంట్లో జరిగే చిన్న చిన్న కార్యక్రమాలకు గుర్తుగా అనాథ పిల్లలకి, వృధాశ్రమాలకి ఏదో ఒక ప్రాంతంలో వారికి సహాయ సహాకారాలు అందిచడం వల్ల బలమైన, సంతోషకరమైన, ఆరోగ్య ప్రదమైన సమాజం ఏర్పడుతుందన్నారు. సురభి వారధి ఫౌండేషన్ ఇటువంటి మానవీ య కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా వివిధ హోమ్స్‌లో నిర్వహించేందుకు కట్టుబడి ఉందని దాతలు స్పందించి, తమ సేవా కార్య క్రమాలకు సహకరించాలని డాక్టర్ ఎంబీఆర్ కామేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమ నిర్వహణలో జి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కవితకు విద్యాశాఖపై పూర్తి నివేదికను అందించిన మహిళా జాగృతి, ధరణి రాణి



సీతాఫలమండి, మేజర్ న్యూస్: తెలంగాణలో కవిత స్థాపించే కొత్త రాజకీయ పార్టీ కోసం.. నియమించిన 50 కమిటీల నివేదిక సమర్పణ లో భాగంగా విద్యాశాఖ కమిటీ లో కీలక బాధ్యతలు నిర్వహించిన ధరణి రాణి సమగ్ర నివేదికను కవితక్కకు సమర్పించారు. తనకు అప్పగించిన బాధ్యతను సమర్ధవంతంగా విద్యాశాఖపై అధ్యయనం చేసి పూర్తి నివేదికను అక్కకు అందజేశారు.



# సాంబశివుడు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- తెలంగాణ అమరవీరుల చరిత్రను ప్రభుత్వం నిక్షిప్తం చేయాలి
- కొనపురి లక్ష్మమ్మకు నివాళులు అర్పించిన జాజుల శ్రీనివాస్ గౌడ్



హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలంగాణ ప్రాంత భూమి, బుక్తి, విముక్తి కోసం తమ విలువైన జీవితాలను దార పోసి పోరాడిన అమరవీరుల జీవిత చరిత్రలను రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్ తరాలకు అందించడానికి చరిత్ర లో నిక్షిప్తం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం వలిగొండ మండలం దాసిరెడ్డిగూడెంలో తెలంగాణ ఉద్యమ పోరాటయోధులు కోనపురి సాంబశివుడు, రాములు ల తల్లి లక్ష్మమ్మ నిన్న ఆకస్మికంగా మరణించిన విషయం తెలిసిన విషయమే దాసిరెడ్డిగూడెంలో లక్ష్మమ్మ చిత్రపటానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ సహచర బీసీ ఉద్యమ నేతలతో కలిసి లక్ష్మమ్మకు నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ గడ్డ ఉద్యమాలకు ఊట చెరువు లాంటిదని, తెలంగాణలో అణచబడిన ప్రజల హక్కుల కోసం తమ విలువైన ప్రాణాలను సమాజం కోసం అర్పించిన తెలంగాణ అమరవీరులను వారి ఆశయాలను భవిష్యత్ తరాలు గుర్తుంచుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. తెలంగాణలో భూస్వామ్య వ్యవస్థ పై తిరుగుబాటు చేసి సమ సమాజం రావాలని పోరాడి అసువులు బాసిన వీరులు ప్రతి పల్లె నుండి ఉద్భవించారని పోరాటాల గడ్డ తెలంగాణకు అడ్డా అని నిరూపించారని వారి నిరూపమాన త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ స్వరాష్ట్రమని ఆయన అన్నారు. తెలంగాణలో వేలాదిమంది వీరుల కు జన్మనిచ్చి సమాజం కోసం అంకితం చేసిన తల్లులు ప్రతి ఊరిలో ఉన్నారని అందులో దాసిరెడ్డిగూడెంలో రాజీలేని పోరాటం చేసిన సాంబశివుడు రాములను కన్నా తల్లి లక్ష్మమ్మని ఆయన కొనియాడారు. సమాజం కోసం తన ఇద్దరు బిడ్డలను అంకితం చేసిన లక్ష్మమ్మ చిరస్మరణీయులు అని ఆయన తెలిపారు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాల బిడ్డల చరిత్రను భవిష్యత్ తరాలకు అందించడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోనపురి కవిత, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి, పట్టణ అధ్యక్షులు రమేష్, నారి మల్లేష,జాజుల భాస్కర్, నరసింహ, జ్యోతి,శంకర్. బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

# కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు ప్రారంభం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని బి జె ఆర్ నగర్ బస్తీ దవాఖాన దగ్గర సుమారు 20 లక్షల రూపా యలతో నూతనంగా చేపట్టిన కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు మంగళవారం కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు పుట్ట శ్రీనివాస్,సెక్రెటరీ నర్సింగ్ రావు,ఆంటోనీ, నవీన్, మహబూబ్, నవీన్, సత్యనారాయణ, ఈశ్వర్,కృష్ణస్వామి, సంతోష్,రాజు,మోహన్,రఘు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాబు, సత్యనారాయ ణ, సంపత్ రావు, కిషోర్, తదితరులు పాల్గొన్నారు

# ఎరుకల మహా దేవప్పకు న్యాయం చేయాలి

## రవిప్రసాద్ గౌడ్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఎరుకల మహాదేవప్ప విషాదకరమరణానికి న్యాయం కోరుతూ డీజీపీ కార్యాలయం వద్ద నిరసన చేపట్టిన సందర్భంగా పోలీసులు అరెస్ట్ చేసి చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ తరలించారు. గ్రామీణ స్థాయిలో ఆదివాసీ నాయకత్వాన్ని పక్కనపెట్టినట్లు వచ్చిన పలు ఆరోపణల వరకు గిరిజన సంక్షేమంపై వారి నిబద్ధతపై తీవ్రమైన అనుమానాలు ఉన్నాయని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్ అన్నారు. యువ గిరిజన నాయకుడు, బిజెపి వార్డ్–6 అభ్యర్థి ఎరుకల మహాదేవప్ప, నిరంతర రాజకీయ ఒత్తిళ్లు మరియు బెదిరింపులకు గురయ్యారని మృతుని కుటుంబాన్ని న్యాయం చేయాలని రవిప్రసాద్ గౌడ్ అన్నారు. ఆయన కుటుంబ సభ్యులు మరియు మద్దతుదారుల ఆరోపణల ప్రకారం, ఈ వేధింపులు తీవ్రమైన మానసిక ఒత్తిడికి దారి తీసి, చివరికి ఈ విషాదానికి కారణమైందని ఓబిసి రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ విమర్శించారు. అరెస్ట్ అయిన వారిలో కార్పొరేటర్ బొక్క మధుసూదన్ రెడ్డి, కనకట్ల హరి, ప్రభుగుప్త, లక్ష్మారెడ్డి, నరేష్, మల్లారెడ్డి, చందు విజయమ్మ, పాల్గొన్నారు.

# శివ స్వాములపై లాఠీ చార్జ్ చేస్తారా?

- లాఠీ ఛార్జీకి పాల్పడిన పోలీసులపై చర్యలకు డిమాండ్
- శ్రీశైలం సర్కారు జాగీరు కాదు- హిందువుల ఆధ్యాత్మిక కేంద్రం
- శివక్షేత్రాన్ని రణరంగంగా మార్చిన పాలకుల నిర్లక్ష్యం
- శ్రీశైలం పాలకమండలి అలసత్వమే సమస్యకు కారణం
- భక్తులపై దౌర్జన్యానికి దిగితే చూస్తూ ఊరుకోదని ఘాటు హెచ్చరిక
- పుణ్య క్షేత్రంలో పోలీసులకు పనేంటని ప్రశ్నించిన బాలస్వామి



హైదరాబాద్, మేజర్ న్యూస్: శ్రీశైలం వంటి మహా శైవ క్షేత్రంలో దర్శనానికి వచ్చిన సాధూ సంతులు, భక్తులపై లాఠీచార్జి జరగడం చరిత్రలోనే అత్యంత సిగ్గుచేటైన ఘటన అని విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర ధర్మాచార్య సంపర్క ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతియుతంగా "ఓం నమః శివాయ" అంటూ దర్శనం కోరిన భక్తులపై బలప్రయోగం చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకు మచ్చగా నిలుస్తోందని పేర్కొన్నారు. సోమవారం శ్రీశైలం మలన్న సన్నిధానంలో సాధూ సంతులు, శివ స్వాములపై జరిగిన దాడిని ఖండిస్తూ మంగళవారం బాలస్వామి పత్రిక ప్రకటన విడుదల చేశారు.భక్తుల భద్రత, క్రమబద్ధమైన దర్శన ఏర్పాట్లు చేయడంలో పూర్తిగా విఫలమైన అధికారులు -- తమ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి లాఠీలతో భక్తులను కొట్టడం అమానుషం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది కేవలం పరిపాలనా తప్పిదం కాదు; హిందూ ధర్మాన్ని, భక్తుల ఆస్తిక భావాలను అణచివేసే దౌర్జన్య చర్య అని పోలీసుల తీరుపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవాలయం అన్నది పోలీసు శిబిరం కాదని, శివ స్వాములు, సాధూ సంతులు నేరస్తులు కాదని, పవిత్ర పుణ్య క్షేత్రంలో పోలీసులకు ఏం పని అని ఆయన ప్రశ్నించారు.అయినా శ్రీశైలంలో భక్తులను శత్రువులుగా చూశారనీ, మహిళలు, వృద్ధులు, చిన్నారులు కూడా లాఠీచార్జికి గురవడం రాష్ట్ర ప్రభుత్వ హిందూ వ్యతిరేక వైఖరిని బహిర్గతం చేస్తోందని విమర్శించారు.భక్తుల సహనాన్ని బలహీనతగా భావిస్తే అది పాలకుల అపోహ అని, హిందూ సమాజం ఇక మౌనంగా ఉండదని,ధర్మక్షేత్రాల్లో దౌర్జన్యం జరిగితే విశ్వహిందూ పరిషత్ నిశ్శబ్దంగా ఉండే ప్రశ్నే లేదని బాలస్వామి హెచ్చరించారు. లాఠీచార్జికి బాధ్యులైన అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలనీ..గాయపడిన భక్తులకు పూర్తి వైద్యసాయం, న్యాయమైన పరిహారం ఇవ్వాలని విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేస్తుందన్నారు.లాఠీ ఛార్జీ ఘటన విషయంలో శ్రీశైలం దేవస్థాన నిర్వహణపై స్వతంత్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో భక్తులపై బలప్రయోగం జరగకుండా స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలన్నారు.ధర్మాన్ని అవమానిస్తే పోరాటం తప్పదని,భక్తుడి గౌరవం కోసం పోరాడటం మా కర్తవ్యమని బాలస్వామి పేర్కొన్నారు.రేపటి మహా శివ రాత్రిని దృష్టి లో ఉంచుకొని భక్తులకు భారీ ఎత్తున ఏర్పాట్లు చేయాలని అధికారులకు, పాలక మండలికి ఆయన సూచించారు.

# డీజీపీ కార్యాలయం ముట్టడిలో అరెస్ట్ అయిన బండ కార్తీక చంద్రారెడ్డి



సీతాఫలమండి, మేజర్ న్యూస్: మక్తల్‌లో బీజేపీ గిరిజన అభ్యర్థి ఎరుకల మహాదేవప్పపై కాంగ్రెస్ చేసిన దారుణానికి నిరసనగా బీజేపీ నేతలు డీజీపీ ఆఫీస్ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండ కార్తీక చంద్రారెడ్డి, మరికొంతమంది నేతలను అరెస్టు చేసి ముషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా కార్తీక రెడ్డి మాట్లాడుతూ న్యాయం చేయాలని కోరినందుకు అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో ప్రజాస్వామ్యం అంటే ఇదేనా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎరుకల మహాదేవప్పపై రాజకీయ వేధింపులే ఆయన ప్రాణాలను బలిగొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం మరోసారి బయటపడిందన్నారు. ఈ సంఘటన పై పూర్తి స్థాయిలో పారదర్శక దర్యాప్తు జరగాలని కార్తీక రెడ్డి డిమాండ్ చేశారు. ఆ కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు తమ పోరాటం ఆగదన్నారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్నజీయర్ స్వామి వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేసిన సీనియర్ జర్నలిస్ట్ గోగులపాటి కృష్ణమోహన్



కొంపల్లి మేజర్ న్యూస్ : ఇటీవల ముచింతల్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో చిన్నజీయర్ స్వామి చేసిన కొన్ని వ్యాఖ్యలు భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయాలకు, శాస్త్రసమ్మత చరిత్రకు విరుద్ధంగా ఉన్నాయని సీనియర్ జర్నలిస్ట్ గోగులపాటి కృష్ణమోహన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆదిశంకరాచార్యులను "వైష్ణవుడు"గా పేర్కొనడం, అలాగే చతురామ్నాయ పీఠాలు ఆదిశంకరాచార్యులు స్థాపించలేదని వ్యాఖ్యానించడం చారిత్రక సత్యాలను వక్రీకరించి నట్లుగా ఉందని ఆయన ఖండించారు.జగద్గురు ఆదిశంకరాచార్యులు స్మార్త సంప్రదాయానికి ఆధారస్తంభమని, శైవ, వైష్ణవ, శాక్త, సౌర, గాణపత్య మార్గాలను అద్వైత సిద్ధాంతంతో సమన్వయపరిచి భారతీయ ఆధ్యాత్మిక ఏకత్వానికి పునాది వేసిన మహానుభావుడని కృష్ణమోహన్ గుర్తు చేశారు. అలాగే, చతురామ్నాయ పీఠాలు ఆదిశంకరాచార్యులే స్థాపించారనే విషయం శాస్త్రాలు, పరంపరలు, చారిత్రక ఆధారాలతో స్పష్టమైందని పేర్కొన్నారు. ఈ వాస్తవాలను తిరస్కరించే వ్యాఖ్యలు సమన్వయాన్ని దెబ్బతీసి అనవసరమైన అపోహలకు దారి తీస్తాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కూడా జగద్గురు పరంపరపై అపహాస్యంగా మాట్లాడిన సందర్భాలు ఆధ్యాత్మిక వేదికల గౌరవాన్ని తగ్గించినవిగా విమర్శలు ఎదుర్కొన్నాయని గుర్తు చేశారు. ఆధ్యాత్మిక ఆచార్యులు సమాజానికి దారి చూపించాల్సినవారని, విభేదాలు రెచ్చగొట్టడం కాదని అన్నారు. శాస్త్రం, సంప్రదాయం, సమన్వయాన్ని బోధించాల్సిన బాధ్యత వారి మీద ఉందని కృష్ణమోహన్ స్పష్టం చేశారు. శైవులు, వైష్ణవులు మధ్య చిచ్చు పెట్టేలా, లేదా ఒక సంప్రదాయాన్ని మరొకదానికి ఎదురుగా నిలబెట్టేలా ఎవరూ మాట్లాడకూడదని ఆయన హితవు పలికారు. భారతీయ ధర్మ బలం విభజనలో కాదు, సమన్వయంలోనే ఉందని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో చిన్నజీయర్ స్వామి తాము చేసిన వ్యాఖ్యలపై స్పష్టత ఇవ్వాలని, లేకపోతే బహిరంగంగా వివరణ లేదా క్షమాపణ ప్రకటించాలని గోగులపాటి కృష్ణమోహన్ డిమాండ్ చేశారు. శాస్త్రసమ్మత ఆధారాలు లేకుండా భారతీయ ఆధ్యాత్మిక పరంపరలను తప్పుగా ప్రతిబింబించే వ్యాఖ్యలు సమాజానికి మేలు చేయవని, భవిష్యత్తులో అయినా బాధ్యతాయుతమైన మాటలే మాట్లాడాలని ఆయన కోరారు.

# తీరనున్న ఎస్పీఆర్ హిల్స్ వాసుల నీటి కష్టాలు

● ఉగాది నాటికి కొత్త పైప్‌లైన్ పూర్తి! ● రాత్రి వేళ నీటి సరఫరాను అరికట్టేందుకు జలమండలి మాస్టర్ ప్లాన్. ● 2.5 కోట్లతో ఫీడర్ మెయిన్ పనులు..
● క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎండీ అశోక్ రెడ్డి. ● పనుల్లో వేగం పెంచాలని, కార్మికుల సంఖ్యను పెంచాలని అధికారులకు ఆదేశం.





హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):బోరబండ, రహ్మత్ నగర్ లోని పలు కాలనీల్లో రాత్రి సమయంలో నీటి సరఫరా వల్ల ప్రజలు ఎదుర్కుంటున్న ఇబ్బందులను పరిష్కరించడానికి రెండున్నర కోట్లతో ఫీడర్ మెయిన్ పైప్ లైన్ నిర్మాణ పనులను చేపడుతున్నారు.ఈ నేపథ్యంలో మంగళవారం ఎస్పీఆర్ హిల్స్ లో నిర్మిస్తున్న పైపులైను నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల పురోగతిని అడిగి తెలుసుకున్న ఎండీ.. పైప్ లైన్ నిర్మాణ పనులలో వేగం పెంచి ఉగాది నాటికి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అవసరం అయితే కార్మికుల సంఖ్య పెంచి, మరిన్ని గ్యాంగులను సమకూర్చుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ఎండీ అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. ఎస్పీఆర్ హిల్స్ ప్రాంతంలో నీటి నిల్వ సామర్థ్యం లేకపోవడంతో కొన్ని ప్రాంతాల్లో మూడు రోజులకు ఒకసారి నీటి సరఫరా చేయడంతో ప్రజలు ఇబ్బంది పడేవారని అన్నారు. దీంతోపాటు మరికొన్ని బస్తీల్లో రాత్రి సమయంలోనూ మంచినీటి సరఫరా చేయడం.. లో ప్రెషర్ లాంటి సమస్యలు ఉండేవని చెప్పారు. గత సంవత్సరంలో బోరబండ, రహమత్ నగర్ డివిజన్ లలోని 52 బస్తీల్లోని, పలు కాలనీల నీటి సమస్యను తీర్చడానికి ప్రభుత్వం దాదాపు రూ. 5.7 కోట్ల వ్యయంతో 3 మిలియన్ లీటర్ల రిజర్వాయర్ ను నిర్మాణం చేపట్టి పూర్తి చేసిందని చెప్పారు. రికార్డ్ స్థాయిలో ఏడాదిన్నరలో నిర్మాణం పూర్తి చేసుకున్న ఈ రిజర్వాయర్ గత సంవత్సరం మే లో రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖా మంత్రి, హైదరాబాద్ ఇంచార్జి మినిస్టర్ శ్రీ పొన్నం ప్రభాకర్ ప్రారంభించారని వివరించారు. అలాగే ఈ రిజర్వాయర్ నిర్మాణం వల్ల బోరబండ, రహమత్ నగర్ డివిజన్లోని 52 బస్తీల్లోని ప్రజలకు ప్రత్యామ్నాయ రోజులలో ఉదయం 4.00 గంటల నుండి రాత్రి 11.00 గంటల వరకు నీటి సరఫరా అందిస్తున్నామని ఎండీ చెప్పారు. అయితే ఈ రిజర్వాయర్ పరిధిలో అన్ని ప్రాంతాలకు రోజు విడిచి రోజు నీటి సరఫరా చేయడంతో పాటు రాత్రి సమయంలో కాకుండా ఉదయం నుండి సాయంత్రం సమయాల్లో సరఫరా చేసే వీలుగా ఎస్పీఆర్ హిల్స్ రిజర్వాయర్ నుండి బ్రహ్మశంకర్ నగర్ దేవాలయం వరకు 450 మిమీ డయా ఎంఎస్ వాటర్ పైప్ లైన్.. అలాగే బ్రహ్మశంకర్ నగర్ దేవాలయం నుండి కార్మిక నగర్ ఆటో స్టాండ్ వరకు 300 మిమీ డయా ఎంఎస్ డీఐ వాటర్ పైప్ లైన్ నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. దీంతో పాటు ఈ పైప్ లైన్ నిర్మాణం పూర్తయితే కార్మిక నగర్, బ్రహ్మశంకర్ నగర్ ప్రాంతాలలో రాత్రి వేళ నీటి సరఫరాను నివారించడమే కాకుండా నీటి సరఫరా సైతం మెరుగవుతుందని వివరించారు. అలాగే నగరంలో రాత్రి సమయంలో నీటి సరఫరా అయ్యే ప్రాంతాలను గుర్తించి నివేదికలను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. సమయానుసారంగా అన్నీ ప్రాంతాల్లో ఉదయం నుంచి సాయంత్రం సమయాల్లో నీటి సరఫరా చేసే విధంగా ప్రణాళికలును రూపొందించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో సీజీఎం ప్రభు, జీఎంలతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కేంద్ర కార్మిక సంఘాల బైక్ ర్యాలీ



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 10 : కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక, రైతు, జాతి వ్యతిరేక కార్పొరేట్ అనుకూల విధానాలను నిరసిస్తూ. ఈ నెల ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలనీ కోరుతూ కేంద్ర కార్మిక సంఘాల హైదరాబాద్ జిల్లా సంఘాలు హైదరాబాద్, బర్కత్ పుర చమన్ నుండి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ను ఏఐటీయూసీ జాతీయ సీనియర్ నాయకులూ వి.ఎస్.బోస్ ప్రారంభించి మాట్లాడుతూ.. నిరంకుశ మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు కార్మిక కోడ్‌లు రద్దు చేయడం, డ్రాఫ్ట్ సీడ్, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవడంతో పాటు మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం పునరుద్ధరణ కోసం ట్రేడ్ యూనియన్లు, రైతులు, వ్యవసాయ కార్మికులు, సంఘటిత, ప్రైవేట్ రంగ సంస్థలు, పారిశ్రామిక ప్రాంతాలు, అసంఘటిత కార్మికులు, బ్యాంకు ఉద్యోగులు, ప్రభుత్వరంగ ఉద్యోగులు దేశ వ్యాప్తంగా దాదాపు 30 కోట్లమంది పాల్గొంటారని తెలిపారు. ఈ సమ్మెలో కార్మికులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ వి.ఎస్.బోస్ కోరారు. ర్యాలీ బర్కత్ పుర చమన్ నుండి ప్రారంభమై నారాయణగూడ, చిక్కడపల్లి, ముషీరాబాద్, గాంధీ హాస్పిటల్ మీదుగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వరకు సాగింది. ర్యాలీ లో ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం. నరసింహ, రాష్ట్ర కార్యదర్శి బి. వెంకటేశం, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కమతం యాదగిరి, నేతలు బొడ్డుపల్లి కిషన్, పి. వెంకటయ్య, సిఐటియు నేతలు కుమార స్వామి,నరేష్, అజయ్ బాబు, ఐ.ఎఫ్.టి.యు నేతలు అనురాధ, అరుణ, శివబాబు, టియుసిఐ నేతలు ఎస్ఎల్ పద్మ, ప్రదీప్,హెచ్ఎంఎస్ నేత అంజాద్ ఖాన్, ఏఐయుటిసి నేత బాత తదితరులు పాల్గొన్నారు.

## అల్లా ఆశీస్సులతో ఎల్లప్పుడూ సంతోషంగా ఉండాలి : హబీబుద్దీన్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఇటీవల గుండె పోటుకు గురై వైద్య చికిత్స తీసుకుని, సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి వచ్చిన మజీదే ఖరీమా అధ్యక్షుడు ఎంజీకె నయూమ్ ఖాన్ ను మంగళవారం పలువురు ముస్లింలు పరామర్శించారు. బిలాల్ ఉల్లత్ నగర్ మజీద్ కమిటీ అధ్యక్షుడు హబీబుద్దీన్ ఆధ్వర్యంలో స్థానిక మైనారిటీ నాయకులు పలువురు నయూమ్ ఖాన్ ను కలిసి స్వీట్ తినిపించి, శాలువాతో సన్మానించి, సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హబీబుద్దీన్ మాట్లాడుతూ, హితుడు, శ్రేయోభిలాషి, మంచి మనిషి, అందరితోనూ కలుపుగోలుగా ఉంటూ నిరంతరం పేద ప్రజలకు సేవచేసే మా మిత్రుడు నయూమ్ ఖాన్ అనారోగ్యా నికి గురి కావడం తమ అందరిని ఎంతగానో కలచివేసిందన్నారు. మెరుగైన వైద్య చికిత్స పొంది, ఆ బాధాకర ఘటన నుంచి కోలుకుని అల్లా దయతో ఆయన క్షేమంగా ఇంటికి రావ డం తమందరికి ఎంతో సంతోషంగా ఉంద న్నారు. అల్లా ఆశీస్సులతో ఆయన ఎల్ల వేళ లా ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండా లని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్ర మంలో మైనారిటీ నాయకులు ఎండి గఫూర్, ఎండి అలీమ్, జహంగీర్, గఫర్ తదితరులు పాల్గొన్నారు.

## కేబుల్ ఛానెల్స్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్స్ ఇవ్వాల్సిందే

జర్నలిస్టు సంఘాల నేతలు




హైదరాబాద్, మేజర్ న్యూస్: కేబుల్ ఛానల్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు ఇచ్చేంత వరకు పోరాటం చేస్తామని జర్నలిస్టు సంఘాల నేతలు స్పష్టం చేశారు. కొత్త జీ.ఓ లో కేబుల్ చానెల్స్ కు ఐ అండ్ పి ఆర్ లో అక్రిడిటేషన్లను పూర్తిగా తొలగించడాన్ని నిరసిస్తూ కేబుల్ ఛానెల్స్ జర్నలిస్టుల జేఏసీ, జర్నలిస్టు సంఘాల నేతలు మంగళవారం ఐ అండ్ పీఆర్ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ ముట్టడిలో పాల్గొన్న టీయుడబ్ల్యు జే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అస్నాని మారుతీ సాగర్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జీ.ఓ 239 ప్రకారం కేబుల్ ఛానెల్స్ కు ఇచ్చిన విధంగా హైదరాబాద్ లో ఐ అండ్ పి ఆర్ ద్వారా 12, ప్రసారాలు జరిగే జిల్లాల్లో 4 అక్రిడిటేషన్స్ కార్డులు ఇవ్వాల్సిందే అన్నారు. టెలివిజన్ రంగంలో కేబుల్ ఛానెల్స్ ది కీలకపాత్ర అన్నారు. అలాంటి వారికి అక్రిడిటేషన్స్ తొలగించడం శోచనీయం అన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా 23 వేల అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయగా ఇప్పుడు వాటి సంఖ్యను 10 వేలకు పరిమితం చేయడానికి కుట్ర జరుగుతుందన్నారు. కేబుల్ ఛానల్ జర్నలిస్టులకు కార్డులు జారీ చేయకపోతే అవసరమైతే హై కోర్టు ను వారి తరుపున ఆశ్రయించడానికి కూడా వెనుకాడబోమని స్పష్టం చేశారు. జీ.ఓ 252, సవరణ జీ.ఓ 103 లో కేబుల్ ఛానెల్స్ కు అసలు ప్రాధాన్యతని ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. కేబుల్ ఛానెల్స్ జర్నలిస్టులకు సంఘీభావంగా పాల్గొన్న తెజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.రమణ కుమార్ మాట్లాడుతూ జీ.ఓ 252 కేబుల్ ఛానెల్స్ కు తీవ్ర అన్యాయం చేసింది అన్నారు. టెలిజన్ చట్టాన్ని రూపొందించిందే కేబుల్ ఛానెల్స్ ను ఆధారం చేసుకొని అని, అలాంటి ఛానెల్స్ కు అక్రిడిటేషన్స్ తొలగించడం విచారకరం అన్నారు. జీ.ఓ 239 ప్రకారం గత పదేళ్లుగా కేబుల్ ఛానెల్స్ జర్నలిస్టులు పొందిన అక్రిడిటేషన్స్ ను ఇప్పుడు ఎందుకు తొలగించారని రమణ కుమార్ ప్రశ్నించారు. కేబుల్ ఛానెల్స్ జర్నలిస్టులకు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీయూ డబ్ల్యు జే రాష్ట్ర కోశాధికారి పి.యోగానంద్, కేబుల్ ఛానెల్స్ జర్నలిస్టు జేఏసీ నేతలు కాచం సత్యనారాయణ, కడకంచి వెంకటేశ్, భరత్, చలపతి, బ్రహ్మం, బొమ్మ అమరేందర్,శివ తదితరులు పాల్గొన్నారు.

## బిగ్ బ్యాంగ్ 25లో మూడు అవార్డులను గెలుచుకున్న టెంపెస్ట్




అమీర్ పేట,మేజర్ న్యూస్:భారత దేశంలోని ప్రముఖ క్రియేటివ్ ఏజెన్సీలలో ఒకటైన టెంపెస్ట్ అడ్వర్టైజింగ్, బిగ్ బ్యాంగ్ అవార్డ్స్ 2025లో మూడు అవార్డులను కైవసం చేసుకుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోతైన పరిశీలనతో కూడిన, ప్రభావవంతమైన బ్రాండ్ కమ్యూనికేషన్ అందించడంలో తనకున్న పట్టును ఈ ఏజెన్సీ మరోసారి నిరూపించుకుందని అన్నారు. ఈ ఏజెన్సీ అందుకున్న పురస్కారాలలో లి సింజెంటా ఇండియా వారి 'హర్ కిసాన్ కా సమాధాన్' బ్రాండ్ ఫిలింకు బ్రాంజ్(కాంస్య) అవార్డు, లి సింజెంటా ఎన్ కే 25 ఏళ్ల ప్రచారం '25 సాల్ సే సఫల్, ఎన్ కే ఫసల్'కు సిల్వర్ అవార్డు, లి దేవ్ అండ్ బస్టర్స్ లాంచ్ క్యాంపెయిన్ కు సిల్వర్ అవార్డు ఉన్నాయన్నారు . వ్యవసాయం నుండి , ఎంటర్టైన్మెంట్ వివిధ రంగాలలో అర్థవంతమైన కథనాలను రూపొందించడంలో టెంపెస్ట్ ఏజెన్సీ సామర్థ్యాన్ని ఈ విజయాలు ప్రతిబింబిస్తున్నాయన్నారు. 'హర్ కిసాన్ కా సమాధాన్' కోసం టెంపెస్ట్ ఏజెన్సీ సింజెంటాను ఒక పరిష్కార భాగస్వామిగా నిలిపింది. ఇది సైన్స్ ఆధారిత ఆవిష్కరణల వాగ్దానాన్ని బలపరుస్తూ రైతుల వివిధ అవసరాలను తీరుస్తుంది. '25 సాల్ సే సఫల్, ఎన్ కే ఫసల్' ప్రచారం భారతీయ వ్యవసాయ రంగంలో సింజెంటా ఎన్ కే.. 25 ఏళ్ల వారసత్వాన్ని వేడుకగా జరుపుకుంది. దేవ్ అండ్ బస్టర్స్ ముంబయి అరంగేట్రం కోసం టెంపెస్ట్ ఆ బ్రాండ్ అమెరికన్ ఆర్కేడ్ శైలిని ముంబయి ఉత్సాహభరితమైన స్ఫూర్తితో మిళితం చేస్తూ 'ఈట్. డ్రింక్. ప్లే. వాచ్.' అనే నినాదంతో ప్రచారం నిర్వహించిందని అన్నారు.తురాబ్ లక్డావాలా ద్వారా స్థాపితమైన టెంపెస్ట్ లోతైన పరిశీలనతో కూడిన కమ్యూనికేషన్ రంగంలో 27 ఏళ్లకు పైగా అనుభవాన్ని కలిగి ఉంది. 'మా అనుభవమే వృద్ధిని అందిస్తుంది' అనే తత్వంతో ఇది పనిచేస్తుందన్నారు.

## కేఎల్‌హెచ్ అజీజ్‌నగర్ క్యాంపస్, వి-హబ్ ఫౌండేషన్ ఎంఓయూ మహిళల నేతృత్వంలోని ఆవిష్కరణలు స్టార్టప్‌ల బలోపేతం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కేఎల్‌హెచ్ అజీజ్‌నగర్ క్యాంపస్, తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలోని వీ-హబ్ ఫౌండేషన్‌తో కలిసి వీ-ఎనేబుల్ ప్రోగ్రామ్ రెండో కోహోర్ట్ అమలుకు వ్యూహాత్మక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందంపై కేఎల్‌హెచ్ అజీజ్‌నగర్ క్యాంపస్ ప్రిన్సిపల్ డా. రామకృష్ణ అకేళ్ల మరియు వీ - హబ్ ఫౌండేషన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సీత పల్లచోళ్ల అధికారికంగా సంతకాలు చేశారు. వీ-ఎనేబుల్ ప్రోగ్రామ్ ఒకే సారి జరిగే కార్యక్రమంగా కాకుండా, నిర్మితమైన వృత్తిపరమైన అభివృద్ధి మార్గంగా రూపుదిద్దుకుంది. కూర్చిన లెర్నింగ్ మాడ్యూల్స్, ఇండస్ట్రీ మెంటర్‌షిప్, స్టార్టప్ భాగస్వామ్యం, వర్చువల్ ఇంటర్న్‌షిప్‌ల ద్వారా విద్యార్థులు తమ విద్యా జ్ఞానాన్ని ప్రాయోగిక నైపుణ్యాలుగా మార్చుకునే అవకాశాన్ని ఈ ప్రోగ్రామ్ కల్పిస్తుంది. దీనివల్ల విద్యార్థులు వాస్తవ ప్రపంచ పనివాతావరణాలు, ఆవిష్కరణల ఆధారిత వ్యాపార నమూనాలు, అభివృద్ధి చెందుతున్న స్టార్టప్ ఎకోసిస్టమ్‌లకు ముందుగానే పరిచయం పొందుతూ, తమ కెరీర్ దిశపై స్పష్టతతో పాటు ఉద్యోగ రంగానికి సిద్ధతను పెంపొందించుకుంటారు. ఈ భాగస్వామ్యంపై స్పందిస్తూ, కేఎల్ డీమ్డ్ టు బి యూనివర్శిటీ వైస్ ప్రెసిడెంట్ ఇఆర్. కొనేరు లక్ష్మణ్ హవిష్ మాట్లాడుతూ, "ప్రతిభకు అవకాశాలు కలిసే వాతావరణాన్ని నిర్మించడంలో ఇలాంటి వ్యూహాత్మక భాగస్వామ్యాలు కీలక పాత్ర పోషిస్తాయి. వీ-హబ్‌తో కలిసి పనిచేయడం ద్వారా మా మహిళా విద్యార్థులకు పరిశ్రమకు అనుగుణమైన నైపుణ్యాలు, వ్యాపార దృక్పథం మరియు వృత్తిపరమైన ఆత్మవిశ్వాసాన్ని ప్రారంభ దశలోనే అందిస్తున్నాం" అన్నారు. ఈ సహకారం విజయవంతంగా అమలుకావడంలో ప్రోగ్రామ్ కన్వీనర్ డా. సాయి సుధ గడ్డే, అలాగే విద్యా అనుసరణ మరియు సంస్థాగత సమన్వయాన్ని సజావుగా నిర్వహించిన అధ్యాపకులు మరియు సిబ్బంది చేసిన కృషి కీలకమని క్యాంపస్ పేర్కొంది. ఆవిష్కరణ వేదికలు, విద్యాసంస్థలు మరియు పరిశ్రమ నాయకులతో భాగస్వామ్యాలను విస్తరిస్తూ, కేఎల్‌హెచ్ అజీజ్‌నగర్ క్యాంపస్ అనుభవాత్మక విద్యను మరియు వర్క్‌ఫోర్స్ సిద్ధతను మరింత లోతుగా పెంపొందిస్తోంది. విద్యాపరిశ్రమ సమన్వయానికి మరియు భవిష్యత్‌కు అనుగుణమైన విద్యకు డైనమిక్ హబ్‌గా తన పాత్రను కేఎల్‌హెచ్ క్యాంపస్ మరింత బలపరుస్తోంది.

# రంజాన్ పండుగకు ప్రత్యేక ఏర్పాట్లు చేయండి

▶▶ జల్ పల్లి డిసి కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం

▶▶ పహాడీ షరీఫ్ దర్గాలో ప్రార్థనలు చేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి








జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 10): శివరాత్రి, రంజాన్ పండుగ నేపథ్యంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డి అధికారులకు సూచించారు. ఈ మేరకు మంగళవారం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి జిహెచ్ఎంసి జల్ పల్లి డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. మహాశివరాత్రి, రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా జల్ పల్లి సర్కిల్ పరిధిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించి తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. సానిటేషన్, వీధి దీపాలు, త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేసి, టెండర్ ప్రక్రియలో ఉన్న పనులకు టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని తెలిపారు. అందుకు సంబంధించిన నిధులను ప్రభుత్వం ద్వారా కేటాయించడం జరుగుతుందన్నారు. పహాడీ షరీఫ్ దర్గా ఉత్సవాలకు, గరిగుట్ట పెద్దమ్మ తల్లి జాతర ఉత్సవాలకు ప్రత్యేక నిధులు మంజూరు చేయించామన్నారు. జల్ పల్లిలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని,5రోజులకు ఒకసారి నీటిని విడుదల చేయడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అన్నారు. సంబంధించిన వాటర్ వర్క్స్ డైరెక్టర్ కు సమస్యను వివరించడం జరిగిందని, త్వరలోనే మంచినీటి సమస్య పరిష్కారమవుతుందని తెలిపారు. బోడిగుట్టలో మంచినీటి రిజర్వాయర్ పూర్తయిందని, జిల్లా మంత్రితో మాట్లాడి త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. అలాగే జల్ పల్లి సర్కిల్ లో శానిటేషన్ సిబ్బంది తక్కువగా ఉన్నారని, 280మంది సిబ్బంది ఉండాల్సిన స్థానంలో, 88మంది సిబ్బంది పనిచేస్తున్నారని, సంబంధించిన అధికారులతో మాట్లాడి శానిటేషన్ సిబ్బందిని పెంచేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం పహాడీ షరీఫ్ బాబా షర్ఫుద్దీన్ దర్గాలో ప్రత్యేక పూజలు చేసి, చాదర్, పూలు సమర్పించి ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి డిప్యూటీ కమిషనర్ బి వెంకట్రామ్, ఇంజనీరింగ్ అధికారులు, మాజీ కౌన్సిలర్ పల్లపు శంకర్, మాజీ ఎంపీటీసీ షేక్ అఫ్జల్, దూడల శ్రీనివాస్ గౌడ్, యంజాల అర్జున్, సుభాష్, వాసు బాబు, నవపేట్ ఆంజనేయులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కలిసిన జిల్లెలగూడ రెడ్డి సంఘం

### నూతన కమిటీ సంఘ భవనానికి స్థలం కేటాయింపుపై సానుకూల హామీ...




బాలాపూర్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 10):ఇటీవల నూతనంగా ఏర్పడిన జిల్లెలగూడ రెడ్డి సంఘం కమిటీ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డిని ఆమె నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు కొత్త జనార్దన్ రెడ్డి తో పాటు కమిటీ సభ్యులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ భేటీలో రెడ్డి సంఘం నాయకులు మాట్లాడుతూ.. సంఘం ఆధ్వర్యంలో ప్రజలకు మరింత చేరువగా సేవలు అందించేందుకు రెడ్డి సంఘ భవనం ఏర్పాటు అత్యవసరమని, అందుకు తగిన స్థలం కేటాయించాలని ఎమ్మెల్యేకు విన్నవించారు.దీనిపై స్పందించిన సబితా ఇంద్రారెడ్డి సమస్యను సానుకూలంగా పరిశీలిస్తామని హామీ ఇస్తూ, తక్షణమే తహసీల్దార్‌ను ఫోన్ ద్వారా సంప్రదించి, అందుబాటులో ఉన్న పలు ప్రదేశాలను పరిశీలించి తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ప్రజా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం ఎప్పుడూ సహకరిస్తుందని ఆమె స్పష్టం చేశారు.అనంతరం జిల్లెలగూడ రెడ్డి సంఘం నూతన కమిటీ సభ్యులు, తమ విజ్ఞప్తికి వెంటనే స్పందించినందుకు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు అర్కల భూపాల్ రెడ్డి, నూతన కమిటీ అధ్యక్షులు కొత్త జనార్దన్ రెడ్డి, ఉపాధ్యక్షులు బొక్క రాజేందర్ రెడ్డి, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి పోరెడ్డి జంగారెడ్డి, ట్రెజరర్ సురసాని సుధాకర్ రెడ్డి, సహాయ కార్యదర్శి రామోల శేఖర్ రెడ్డి, మల్లెల ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు అర్కల కామేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మల్లన్న స్వామి కళ్యాణోత్సవం



మణికొండ , మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 10)ః మణికొండలోని మల్లన్న స్వామి కళ్యాణోత్సవంలో భాగంగా మంగళవారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మణికొండ మాజీ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటి చైర్మన్ తలారి మల్లేష్, నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ బుద్దొలు శ్రీరాములు, నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ ఏర్పుల కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రవణ్‌కుమార్, గంగాధర్, సంతోష్, శివగంగ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ నిర్మాణానికి 40వేలు విరాళం అందజేసిన గౌడ సంఘం నాయకులు



కొందుర్గు, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 10): మండల పరిధిలోని లక్ష్మీదేవునిపల్లిలో నూతన దేవాలయం నిర్మాణం కోసం మంగళవారం 40వేల రూపాయలను గ్రామానికి చెందిన గౌడ సంఘం నాయకులు విరాళం అందజేసినట్లు దేవాలయ కమిటి చైర్మెన్ పి ప్రశాంత్ తెలిపారు. గ్రామంలో నూతనంగా హనుమాన్ దేవాలయం, శివాలయం, రామాలయం లతోపాటు నవగ్రహాలను, నాగులను ఏర్పాటు చేయడం జరుగుతుందని, అలాగే గ్రామంలో బొడ్రాయిని ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇందుకోసం గ్రామస్థులందరూ తమ సహకారాన్ని అందజేస్తున్నారని, దాతలు కూడా తమకు తోచిన విధంగా విరాళాలను అందజేస్తున్నారని ప్రశాంత్ వివరించారు. ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక భావన ఉండాలని, తద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. దేవాలయ నిర్మాణానికి విరాళం అందజేసిన గౌడ సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ అనూష దామోదర్, మాజీ సర్పంచ్ పి నర్సింలు, చింతల్ వెంకటేశ్వర స్వామి దేవాలయం చైర్మెన్ రాఘవేందర్ గౌడ్, లింగం గౌడ్, సుధాకర్ గౌడ్, సి బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

### సిపిఎం మండల కార్యదర్శి ఉట్టి బాలరాజ్



కందుకూరు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 10): రేపు దేశవ్యాప్తంగా చేపట్టిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి బుట్టి బాలరాజ్ పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని ఆకుల మైలారంలో శాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... నల్ల చట్టాలను తీసుకొచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేపట్టిన సమ్మెలో రైతులు, వ్యవసాయ కార్మికులు, ఉపాధి కూలీ లు, ఆశా, అంగన్వాడీ, మధ్యాహ్న భోజన, ఐకెపి, ఎల్ఐసి, ఆర్టిసి, ఎలక్ట్రిసిటీ ఉద్యోగులు సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ శాఖ సెక్రెటరీ నోముల నరసింహ, భరత్ కుమార్, సీనియర్ నాయకులు బల్కం శ్రీరాములు, వార్డు సభ్యులు కాళిదాస్, గందు మహేందర్, రావుల కృష్ణ, మల్లేష్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# జలమండలి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

▶▶ గ్రాట్యుటీ, కుటుంబ పెన్షన్, కారుణ్య నియామకాలు అమలు చేయాలి ▶▶ యాజమాన్యానికి తెలంగాణ జలమండలి ఉద్యోగుల యూనియన్ అధ్యక్షులు మొగుళ్ళ రాజిరెడ్డి, వినతి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ (హెచ్ఎండబ్ల్యూఎస్ ?ఎస్.బి ) లో పనిచేస్తున్న ఉద్యోగులకు సంబంధించిన దీర్ఘకాలంగా పెండింగ్ ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ జలమండలి ఉద్యోగుల యూనియన్ (టిజెఈయు) యాజమాన్యాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు తెలంగాణ జలమండలి ఉద్యోగుల యూనియన్ (ఐ.ఎన్.టి.యు.సి) ప్రతినిధి బృందం మంగళవారం హెచ్ఎండబ్ల్యూఎస్ ?ఎస్.బి మేనేజింగ్ డైరెక్టర్ కె.అశోక్ రెడ్డికి ఒక విజ్ఞాపన పత్రాన్ని మంగళవారం సమర్పించింది. ఉద్యోగుల సంక్షేమం, బోర్డు పనితీరు మెరుగుదల కోసం యాజమాన్యం ఇటీవల చేపట్టిన చర్యలకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఉద్యోగులపై పెరుగుతున్న పనిభారం దృష్ట్యా తక్షణ చర్యలు అవసరమని యూనియన్ స్పష్టం చేసింది. బోర్డును పరిపాలనా సౌలభ్యం కోసం మూడు జోన్లుగా విభజించనున్న నేపథ్యంలో, స్థాపన, ఖాతాలు, సాంకేతిక విభాగాలు, ఫీల్డ్ సిబ్బందిపై పనిభారం మరింత పెరిగే అవకాశం ఉందని యూనియన్ తెలియజేసింది. తగిన స్థాయిలో కొత్త పోస్టులు మంజూరు చేయకపోతే పనుల నిర్వహణ తీవ్రంగా ప్రభావితమవుతుందని యూనియన్ తెలిపింది. ఈ సందర్భంగా తెలంగాణ జలమండలి ఉద్యోగుల యూనియన్ అధ్యక్షులు మొగుళ్ళ రాజిరెడ్డి మాట్లాడుతూ జలమండలి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను యాజమాన్యానికి తెలియజేశామని, పెండింగ్ సమస్యలన్నింటిపై త్వరితగతిన అనుకూల నిర్ణయాలు తీసుకోవాలని యాజమాన్యాన్ని కోరినట్లు ఆయన తెలిపారు. ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకెళ్ళి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. 2004 సెప్టెంబర్ 1వ తేదీ నుండి లేదా అనంతరం నియమితులైన సి.పి.ఎస్, ఎన్.పి.ఎస్ ఉద్యోగులకు రిటైర్మెంట్ గ్రాట్యుటీ, మరణ గ్రాట్యుటీ చెల్లింపులపై బోర్డు ఇప్పటికే ఉత్తర్వులు స్వీకరించినప్పటికీ, ఇప్పటివరకు అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేసింది. దీని వల్ల రిటైర్ అయిన ఉద్యోగులు, విధి నిర్వహణలో మృతి చెందిన ఉద్యోగుల కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. తక్షణమే సంబంధిత ఉత్తర్వులు జారీ చేసి గ్రాట్యుటీ చెల్లింపులు చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ పరిధిలో ఉన్న ఉద్యోగులకు కుటుంబ పెన్షన్, వైకల్య పెన్షన్ వర్తింపజేయాలన్న జిఓ 58 (11-06-2021) ని ఇప్పటివరకు హెచ్ఎండబ్ల్యూఎస్ ?ఎస్.బి లో అమలు చేయలేదన్నారు. సిపిఎస్ ద్వారా లభించే పెన్షన్ చాలా తక్కువగా ఉండటంతో కుటుంబ పెన్షనర్లు రోజువారీ అవసరాలు కూడా తీర్చుకోలేని పరిస్థితి నెలకొందని తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను తక్షణమే అమలు చేయాలని కోరారు. విధి నిర్వహణలో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు కల్పించినప్పటికీ, గ్రాడ్యుయేషన్ అర్హత కలిగిన వారిని తగిన పోస్టుల్లో నియమించడంలో అన్యాయం జరుగుతోందని ఆయన విమర్శించారు. జూనియర్ అసిస్టెంట్ పోస్టుల్లో ఉన్న ఖాళీలకు కేటాయించాల్సిన 5 శాతం కారుణ్య కోటాను పాటించకుండా, నేరుగా ప్రభుత్వానికి నియామకాల కోసం తెలియజేయడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న సుమారు 56 జూనియర్ అసిస్టెంట్ పోస్టులను అర్హత కలిగిన జిపిఈ (పిఅండ్ఏ) ఉద్యోగులతో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్ అయిన ఎన్ ఉద్యోగులకు సరిపడని పెన్షన్ కారణంగా వైద్య ఖర్చులు భరించడం కష్టంగా మారిందని తెలిపారు. ఇతర పెన్షనర్ల మాదిరిగానే ఎన్ పెన్షనర్లకు కూడా మెడిక్లెయిమ్ పాలసీ, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. హెల్త్ స్కీమ్ నుంచి ఎన్ పెన్షనర్లను తప్పించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఎటిఓ (క్యూటి) ప్రమోషన్ల కారణంగా ఖాళీ అయిన 7 జెటిఓ (క్యూటి) పోస్టులను, సీనియారిటీ ఆధారంగా అర్హత కలిగిన అంతర్గత అభ్యర్థులతో వెంటనే భర్తీ చేయాలని సంఘం విజ్ఞప్తి చేశారు. 2024లో చేపట్టిన సామూహిక బదిలీలను ఆరు నెలల తర్వాత పునఃసమీక్షిస్తామని ఇచ్చిన హామీని యాజమాన్యం ఇప్పటివరకు అమలు చేయలేదని తెలిపారు. ఉద్యోగుల నివాస ప్రాంతాలు, ఆరోగ్య పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని మానవీయ దృక్పథంతో బదిలీలను పునఃసమీక్షించాలని కోరారు. వాటర్ సప్లై, సీవరేజ్ మెయింటెనెన్స్ విభాగాల్లో చివరి గ్రేడ్ ఉద్యోగుల కొరత తీవ్రంగా ఉందని వెల్లడించారు. ప్రమోషన్లు, మరణాలు, పదవీ విరమణల వల్ల లైన్ సిబ్బంది సంఖ్య గణనీయంగా తగ్గిందని తె8లిపారు. రోజువారీ నీటి సరఫరా సజావుగా కొనసాగేందుకు జిపిఎఫ్ క్యాడర్ బ్రాంచ్ మార్పులకు తక్షణమే ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తే సంస్థ పనితీరు మెరుగుపడడమే కాకుండా ఉద్యోగుల మనోధైర్యం పెరుగుతుందని రాజిరెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర రాజ్, అసోసియేట్ అధ్యక్షులు అల్లి శ్రావణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ లు ఏం.రాజా, కె. ఆనంద్ రెడ్డి, వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు కె.రాజి రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు ఎండి.జహంగీర్, ఎస్సీ /ఎస్టీ అసోసియేషన్ వైస్ చైర్మన్ శంకర్ ప్రకాష్, మేవ నేత అక్తర్ అలీ, యూనియన్ నేతలు సి.రాజు, జి. కృష్ణ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న వయసులోనే నాయకత్వానికి బీజం దేశంలో తొలిసారి 'టీన్స్ కార్పొరేట్ లీడర్‌షిప్ ఛాలెంజ్' నిర్వహించిన ఈథేమ్స్‌నిజ జీవిత కార్పొరేట్ అనుభవాలతో భవిష్యత్ వ్యాపార నాయకులుగా విద్యార్థుల తయారీ




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్‌కు చెందిన ఫ్యూచరిస్టిక్ బిజినెస్ మేనేజ్‌మెంట్ సంస్థ ఈథేమ్స్ బిజినెస్ స్కూల్ (ఈబీఎస్ ) దేశంలోనే తొలిసారిగా 'టీన్స్ కార్పొరేట్ లీడర్‌షిప్ ఛాలెంజ్ ను విజయవంతంగా నిర్వహించినట్లు ప్రకటించింది. పాఠ్యపుస్తకాలు, పరీక్షలకే పరిమితం కాకుండా, స్కూల్ విద్యార్థులను చిన్న వయసులోనే కార్పొరేట్ నాయకత్వం వైపు తీసుకెళ్లే ఉద్దేశంతో రూపొందించిన ఈ పోటీ దేశంలోనే ఒక వినూత్న ప్రయోగంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులను సీఈఓ , సీఫ్ఓ ,సీఎంఓ ,సీటీఓ ,సీహెచ్ఆర్ఓ వంటి కీలక కార్పొరేట్ పాత్రల్లో ఉంచి, నిజ జీవిత వ్యాపార పరిస్థితులను అనుకరించే విధంగా పోటీ నిర్వహించారు. ఈ సిమ్యులేషన్లలో విద్యార్థులు ఒత్తిడిలో నిర్ణయాలు తీసుకోవడం, వ్యాపార పరిస్థితులను విశ్లేషించడం, ఆలోచనలను ప్రజెంట్ చేయడం, బృందంగా పనిచేయడం వంటి అంశాల్లో తమ సామర్థ్యాన్ని చూపించారు. ఈ సందర్భంగా ఈథేమ్స్ బిజినెస్ స్కూల్ ఛైర్మన్ కాలి ప్రసాద్ గాదిరాజు మాట్లాడుతూ, "నాయకత్వం అనేది డిగ్రీ పూర్తయ్యాక నేర్చుకునే నైపుణ్యం కాదు. అది చిన్న వయసులోనే పెంపొందించాలి. ఆ దిశగా స్కూల్ స్థాయిలోనే ప్రారంభించాలనే ఉద్దేశంతోనే టీసీఎల్‌సీని రూపొందించాం" అని అన్నారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 8వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు ఈ ఛాలెంజ్ అందుబాటులో ఉంచారు. 30కి పైగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి 3,000 మందికిపైగా విద్యార్థులు ప్రాథమిక దశలో పాల్గొన్నారు. వీరిలో 300 మంది ఫైనల్స్‌కు ఎంపిక కాగా, చివరకు 12 మంది 'టీన్స్ కార్పొరేట్ లీడర్స్'గా అవతరించారు. ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం భారతదేశం గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ రాజధానిగా ఎదుగుతున్న నేపథ్యంలో, విద్యార్థులకు చిన్న వయసులోనే కార్పొరేట్ కెరీర్ అవకాశాలపై అవగాహన కల్పించడమని కాలి ప్రసాద్ గాదిరాజు తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కారణంగా తక్కువ స్థాయి సాఫ్ట్‌వేర్, రొటీన్ టెక్నికల్ ఉద్యోగాలు ప్రభావితమవుతున్న సమయంలో, నిర్ణయాలు తీసుకునే నాయకత్వ నైపుణ్యాలున్న వ్యక్తుల కొరత ప్రపంచవ్యాప్తంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వీవీ లక్ష్మీనారాయణ, ఐపీఎస్ (రిటైర్డ్) మాట్లాడుతూ, "మన విద్యా వ్యవస్థ పరీక్షలకే పరిమితం అయింది. సృజనాత్మకతను ప్రోత్సహించడంలో విఫలమవుతోంది. ఒక దేశం ఎదగాలంటే సృజనాత్మకత అవసరం. ఊహాశక్తి ఉన్న దేశమే నిలబడుతుంది" అని అన్నారు.

## నిరసన కార్యక్రమంలో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ నాయకులు

మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 10): ఢిల్లీ జంతర్ మంతర్ రాహుల్ గాంధీ నోరు నొక్కే ప్రయత్నం చేస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని మెడలు వంచే కార్యక్రమంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..భారతదేశ గొంతుగా అడుగడుగున ప్రశ్నిస్తుంటే అటు పార్లమెంటులోనూ ఇటు ప్రజల్లోనూ సూటిగా జవాబు చెప్పలేని భాజాపా ప్రభుత్వం చేస్తున్నటువంటి నిరంకుశ పాలనపై యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రధాని మోడీపై నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ నిరసన కార్యక్రమంలో నేషనల్ ప్రెసిడెంట్ తరుణ్ , తెలంగాణ రాష్ట్ర యూత్ అధ్యక్షుడు శివచరణ్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు సుభాన్ యాదవ్,మహేశ్వరం మండల యూత్‌అధ్యక్షుడు చిన్నతూప్రా సర్పంచ్ రాజు గొల్లూరి, కందుకూరు మండల యూత్ ప్రెసిడెంట్ వెంకటేష్ గౌడ్‌నాయకులు సంతోష్ భవ్య రోషిని జైస్వాల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ లైబ్రరీ పెన్షనర్ ఉద్యోగుల సర్వసభ్య సమావేశం!




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణ జిల్లా గ్రంథాలయ సంస్థల పెన్షనర్ల రాష్ట్ర సంఘ సర్వసభ్య సమావేశం ఈరోజు హైదరాబాదులోని సిటీ సెంట్రల్ లైబ్రరీలో సంఘ అధ్యక్షులు శ్రీ కొక్కుల దేవేందర్ అధ్యక్షతన జరిగినది. జిల్లా గ్రంథాలయ సంస్థ పెన్షనర్లకు IFMIS porter ద్వారా పెన్షన్స్ చెల్లిస్తున్నందుకు మరియు ఏప్రిల్ ఫస్ట్ నుండి అన్ని జిల్లా గ్రంథాలయ సంస్థల పెన్షనర్లకు IFMIS porter ద్వారా చెల్లిస్తామని ప్రభుత్వం తెలిపినందులకు ప్రభుత్వానికి ధన్య వాదములు తెలిపినారు కొక్కుల దేవేందర్. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల జేఏసీ అధ్యక్షులు కే లక్ష్మయ్య గారు మాట్లాడుతూ ఐదు ణూ లు బాకీ ఉన్నందున త్వరలో ప్రభుత్వం చెల్లించాలని,అలాగే హెల్త్ కార్డ్స్ కూడా ప్రభుత్వ వారు తొందరగా పెన్షనర్లకు ఇవ్వాలని లక్ష్మయ్య గారు ఈ సమావేశంలో డిమాండ్ చేసినారు. ముఖ్యంగా పెన్షనర్ల సమస్యల గురించి ఈ సమావేశంలో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి సోమశివయ్య, కోశాధికారి దాచేపల్లి బుచ్చయ్య, తుమ్మ సత్యనారాయణ,వీరప్ప,పి నాగేశ్వరరావు, వి నాగేశ్వరరావు, పెన్షనర్ల జేఏసీ ప్రధాన కార్యదర్శి తులసి సత్యనారాయణ, సిద్దుల జ్ఞానేశ్వర్, కృష్ణ ప్రసాద్, జిల్లా అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టీఆర్‌టి కమ్యూనిటీ హాల్‌ను త్వరలో ప్రజల అందుబాటులోకి తెసాము..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ లోని శ్రీ లక్ష్మి గణపతి దేవాలయం సమీపంలో ఉన్నలిటీ ఆర్‌టి కమ్యూనిటీ హాల్‌లి నిరుపయోగంగా ఉన్న కారణంగా స్థానికుల ఫిర్యాదు మేరకు గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి ఎ.పావని వినయ్ కుమార్ కమ్యూనిటీ హాల్ ను అధికారులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ లికమ్యూనిటీ హాల్ మరమత్తుల కొరకు రూ: 3 లక్షల నిధులను మంజూరు చేయించామని, వెంటనే కావలిసిన సదుపాయాలను సమకూర్చి,బోరేవెల్ మరియు మరుగుదోడ్ల మర మత్తులు, పెయింటింగ్ తో పాటు అవసరమున్న అన్ని పనులను పూర్తి చేసి మరో 20 రోజుల్లో ప్రజలు వారి శుభకార్యాలకు ఉపయోగించుకొనే విధంగా అందుబాటులోకి తెస్తామని కార్పొరేటర్ తెలిపారు.కార్యక్రమంలో లిబిజెపి సికిం ద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ శ్రీ ఎ.వినయ్ కుమార్ , ఇంజ నీరింగ్ ఎ.ఈ అబ్దుల్ సలామ్, వర్క్ ఇన్స్పెక్టర్ మహేష్, ఎఈ మల్లికార్జున్ వారి సిబ్బంది మరియు బిజెపి నాయకులు ముత్యాలు,కృష్ణ ప్రసాద్, ఎం. ఉమేష్, భారత్,నర్సింహ,గోపి,జ్ఞానేశ్వర్,సాయిగౌడ్,ప్రశాంత్,సంయుక్త రాణి,లక్ష్మి, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలి

**కొరివి బాలకృష్ణ ముదిరాజ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన విమలక్క**

కందుకూరు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 10): నిరుద్యోగులకు సంబంధించిన జాబ్ క్యాలెండర్ ను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని అరుణోదయ సంస్కృతిక అధ్యక్షురాలు విమలక్క అన్నారు.మంగళవారం ఓయూ ఆర్ట్స్ కాలేజ్ ఎదుట తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, తెలంగాణ గురుకుల టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొరివి బాలకృష్ణ ముదిరాజ్ జన్మదిన వేడుకల్లో పాల్గొని బాలకృష్ణ ముదిరాజ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విమలక్క మాట్లాడుతూ...విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు.జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో ముదిరాజ్ విద్యార్థి సంఘం ప్రెసిడెంట్ లక్ష్మి గారి ఆంజనేయులు, ఓయూ శంకర్, పీ డీఎస్ యూ రాష్ట్ర అధ్యక్షుడు నాగేశ్వరరావు,ఎన్టివిఎస్ సంఘం అధ్యక్షుడు కొత్తపల్లి తిరుపతి, సాయిలు,ఆంజనేయులు,డాక్టర్ జోలూరి శంకర్,భానోడు పాండురంగ, సాయినాథ్, పలువురు విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డోన్--సికింద్రాబాద్ సెక్షన్ తనిఖీ

## దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ



హైదరాబాద్, మేజర్ న్యూస్: దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ డోన్ - సికింద్రాబాద్ సెక్షన్‌ను తనిఖీ చేశారు. ఆయనతో పాటు హైదరాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ సంతోష్ కుమార్ వర్మ, ఇతర సీనియర్ అధికారులు తనిఖీలో పాల్గొన్నారు. జనరల్ మేనేజర్ డోన్ నుండి సికింద్రాబాద్ సెక్షన్ వరకు రియర్ విండో తనిఖీ నిర్వహించారు. ఈ సెక్షన్ లోగల ప్రముఖ స్టేషన్లను కూడా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో ట్రాక్‌లు, సిగ్నలింగ్ వ్యవస్థ, వంతెనలకు సంబందించిన భద్రతా అంశాలను సమీక్షించారు. జనరల్ మేనేజర్ కర్నూలు సిటీ రైల్వే స్టేషన్ వివరణాత్మక తనిఖీలో ప్రయాణీకులకు అందుబాటులోనున్న సౌకర్యాలు, స్టేషన్ ప్రాంగణాన్ని పరిశీలించారు. అమృత్ స్టేషన్ పథకంలో భాగంగా రూ. 46.62 కోట్ల వ్యయంతో స్టేషన్‌లో చేపట్టిన పునరాభివృద్ధి పనుల పురోగతిని కూడా ఆయన సమీక్షించారు. తదుపరి సంజయ్ కుమార్ శ్రీవాస్తవ తనిఖీలో భాగంగా రూ. 6.7కోట్లతో వ్యయంతో పునరాభివృద్ధి చెందుతున్న ఎస్.బి.బి జోగులాంబ అమృత్ స్టేషన్ లోని, ప్రయాణీకుల సౌకర్యాలను సమీక్షించారు. స్టేషన్ ప్రాంగణ ప్రాంతాన్ని పరిశీలించారు. జనరల్ మేనేజర్ గద్వాల్ రైల్వే స్టేషన్‌లో రూ. 42.82 కోట్లతో చేపట్టిన పునరాభివృద్ధి పనులను కూడా పరిశీలించారు. పనుల పురోగతిని ఆయన సమీక్షించారు. పునరాభివృద్ధి పనులను మరింత వేగవంతంగా చేయాలని అధికారులకు సూచించారు. జనరల్ మేనేజర్ కృష్ణ వంతెన వద్ద భద్రతా తనిఖీని నిర్వహించి ట్రాక్‌మెన్‌లతో సంభాషించారు. అరేపల్లి వద్ద లెవల్ క్రాసింగ్ గేట్ నంబర్ 96-జు ను కూడా తనిఖీ చేసి గేట్‌మ్యాన్‌తో భద్రతా అంశాలపై సంభాషించారు. మహబూబ్ నగర్ అమృత్ రైల్వే స్టేషన్ ను రూ. 39.82 కోట్ల వ్యయంతో చేపట్టిన పునరాభివృద్ధి పనులను సంజయ్ కుమార్ శ్రీవాస్తవ క్షుణ్ణంగా తనిఖీ చేసి, ప్రయాణీకుల సౌకర్యాలు, వసతులను పరిశీలించారు. జనరల్ మేనేజర్ అమృత్ స్టేషన్ పనులను పరిశీలిస్తూ నిర్మాణ ప్రాంతంలో అన్ని భద్రతా జాగ్రత్తలు పాటించాలని అధికారులకు సూచించారు. సంజయ్ కుమార్ శ్రీవాస్తవ రన్నింగ్ రూమ్ మరియు సిబ్బంది లాబీని కూడా పరిశీలించారు. తనిఖీలో భాగంగా, జనరల్ మేనేజర్ సిబ్బంది లాబీలో బ్రీత్ అనలైజర్ పరీక్ష పరికరాల పని తీరును తనిఖీ చేశారు. ఆర్. ఎస్ వాల్వ్ సిమ్యులేటర్‌ను కూడా ప్రారంభించారు. తరువాత, జనరల్ మేనేజర్ జడ్చర్ల రైల్వే స్టేషన్ తనిఖీలో రూ. 36.67 కోట్లవ్యయంతో చేపట్టిన పునరాభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. సిగ్నల్ & టెలికాం సిబ్బంది స్టేషన్‌లో ప్రదర్శించిన సిగ్నలింగ్ పరికరాలను కూడా ఆయన పరిశీలించారు. తరువాత శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ షాద్‌నగర్ రైల్వే స్టేషన్‌ను కూడా పరిశీలిస్తూ ప్రయాణీకులకు అందుతున్న సౌకర్యాలు మరియు వసతులను ఆయన సమీక్షించారు. రూ. 32.99 కోట్లతో చేపట్టిన అమృత్ స్టేషన్ పనుల పురోగతిని కూడా ఆయన పరిశీలించారు. ఈ తనిఖీ సమయంలో, వివిధ ప్రజా ప్రతినిధులు జనరల్ మేనేజర్‌ను కలిసి, తమ ప్రాంతానికి సంబంధించిన పలు రైలు అభివృద్ధి పనులకు సంబంధించిన తమ విజ్ఞప్తులను సమర్పించారు.

# జడ్జెస్ కాలనీ నూతన కమిటీ ఎన్నిక

- నాలుగోసారి అధ్యక్షుడుగా ఎన్నికైన బాలగోని అంజయ్యగౌడ్
- ప్రధాన కార్యదర్శిగా మాధవర పు బ్రహ్మయ్య
- ఎమ్మెల్యే దేవిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన నూతన కమిటీ






వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధి మన్సూరాబాద్‌లోని జడ్జెస్ కాలనీ ఫేస్-1 సంక్షేమ సంఘం నూతన కమిటి ఎన్నికయింది. నూతన అధ్యక్షులుగా బాలగోని అంజయ్యగౌడ్ నాలుగోసారి ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శి మాధవరపు బ్రహ్మయ్య, కోశాధికారిగా సిలివేరు గాలయ్య, వైస్ ప్రసిడెంట్ మెరుగుమెళ్ల కుమార స్వామి, గడ్డం రంగారెడ్డి, బూరెల్ల భాస్కర్, మూడెం కిషన్‌గౌడ్, సహాయ కోశాధికారిగా వనం ఓంకార్, ఎస్. నటరాజన్, కె. శ్రీనివాస్, చింతకుంట్ల పుల్లారెడ్డి, బి. దినేష్, అసిస్టెంట్ సెక్రటరీగా వి. వెంకటేశ్వర్‌రెడ్డి, ఎం.గోపిరెడ్డి, ఎస్. శ్రీనివాస్‌చారి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పి. సురేస్‌రెడి ఎస్. యాదగిరి, వి. శ్రీనివాస్‌గౌడ్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు బిఆర్‌ఎస్ నాయకులు జక్కిడి రఘువీర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే నూతన కమిటి సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కాలనీ అభివృద్ధికి సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు. ఫిబ్రవరి 8వ తేదీన నాలుగోసారి అధ్యక్షులుగా ఎన్నుకున్న కాలనీ వాసులకు అంజయ్యగౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లవేళలా కాలనీ వాసులకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సభ్యులు రాజమణి, లక్ష్మీభాయి, శేషభాయ్, లక్ష్మమ్మ, సైదమ్మ పాల్గొన్నారు.

## అర్హాత కలిగిన మహిళా సంఘాల సభ్యులు పీఎంఎఫ్ఎం స్కీంను సద్వినియోగం చేసుకోండి : ఏపిఎం నీరజ



ఆమనగల్లు: మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 10) అర్హులైన స్వయం సహాయక సంఘాల సభ్యులు ప్రధానమంత్రి ఫోర్మలైజేషన్ ఆఫ్ మైక్రోఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ ప్రైజెస్ (పి ఎం ఎఫ్ ఎం ఈ) స్కీం ను సద్వినియోగం చేసుకోవాలని ఏపిఎం నీరజ కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న పథకం ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ సెక్టర్ లో అసంఘటిత విభాగాలలో ప్రస్తుతం ఉన్న వ్యక్తిగత సూక్ష్మ సంస్థల పోటీ తత్వాన్ని పెంపొందించేందుకు, ఆ రంగంలో ఉన్న సూక్ష్మ సంస్థలను లాంచన ప్రాయముగాచేయడం, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు, స్వయం సహాయక బృందాలకు అందించడం పథకం ఉద్దేశమని ఆమె వివరించారు. సూక్ష్మ సంస్థల యొక్క వ్యక్తిగత, గ్రూపు మద్దతు, ఉత్పత్తులకు బ్రాండింగ్ మార్కెటింగ్, అర్హాత కలిగిన వ్యక్తి గల మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ప్రాజెక్టు ఖర్చులో 35 శాతం గరిష్ట పరిమితి తో యూనిట్ కు పది లక్షల వరకు సబ్సిడీ, ఆహార శుద్ధి రంగాన్ని సంస్థ గతంగా బలోపేతం చేయడం, బలమైన ప్రాజెక్టు మేనేజ్మెంట్ ఫ్రేమ్ వర్క్ ఏర్పాటు చేయడం, వ్యక్తిగత సూక్ష్మ సంస్థలకు ట్రైనింగ్, హ్యాండ్ హోల్డింగ్ సపోర్ట్ చేయనున్నట్లు తెలిపారు. మండలంలోని ఆసక్తి ఉన్న స్వయం సహాయక సంఘాల లోని అర్హాత కలిగిన సభ్యుల ద్వారా దరఖాస్తుల స్వీకరించి ఎంపిక చేసి ఈ నెల 14వ తేదీలోగా డిఆర్డిఏ కార్యాలయానికి డాక్యుమెంటు లతో దరఖాస్తులను అందజేయాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఆదేశించినట్లు ఆమె పేర్కొన్నారు. అర్హాత కలిగిన మహిళా సంఘాల సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# యాదవులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి

### యాదవులు బిపి మండల్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

### మల్లన్న స్వామి కళ్యాణంలో : యాదవ జెఏసి చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః యాదవులు అన్ని రంగాల్లో రాణించాలని, ముఖ్యంగా విద్య, రాజకీయరంగాల్లో అభివృద్ధి చెంది రాజ్యాధికారం దిశగా పయనించాల్సిన అవసరం ఉందని యాదవ జెఏసి చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం నాగర్ కర్నూల్ మండలం తుడుకుర్తి గ్రామంలో మల్లన్న స్వామి కళ్యాణ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. బిసి రిజర్వేషన్ల పితామహుడు బిసి మండల్‌ను యాదవులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. యాదవులు నీతి నిజాయితీ కలిగిన వారన్నారు. యాదవ యువత ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. యాదవులందరూ ఐక్యంగా తమ హక్కులను సాధించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. యాదవ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత యాదవ యువతరం మీద ఆదారపడి ఉందన్నారు. యాదవ మహనీయులైన కాటమరాజు, బిపి మండల్, ఛత్రపతి శివాజీ చరిత్రను యాదవులు తెలుసుకోవాలన్నారు. యాదవులు ప్రకృతిని ప్రేమించే వారన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ జెఏసి నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు చింతకుంట శ్రీనివాస్‌యాదవ్, మండల అధ్యక్షుడు మల్లేష్‌యాదవ్, డిప్యూటీ సర్పంచ్ గంగనమోని వెంకటయ్యయాదవ్, బొందయ్య యాదవ్, నిరంజన్ యాదవ్, అనంతయ్య యాదవ్, శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## యు.పి.ఎస్.సి. పరీక్షలు విజయవంతంగా పూర్తి -డి.ఆర్.ఓ. వెంకటాచారి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్‌హాల్‌లో ఆదివారం జరిగిన యు.పి.ఎస్.సి. ఇంజినీరింగ్ సర్వీసెస్,,కంబైన్డ్ జియో సైంటిస్ట్ పరీక్షల నిర్వహణపై వెన్యూ సూపర్‌వైజర్లు,లోకల్ ఇన్స్‌క్టింగ్ ఆఫీసర్లు,లైన్ డిపార్టుమెంట్ అధికారులో డి.ఆర్.ఓ. వెంకటాచారి డి- బ్రీఫింగ్ సమావేశంలో పాల్గొని సమీక్షించారు. పరీక్షల్లో అభ్యర్థులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వహించినందుకు సంబంధిత అధికారులను ఆయన అభినందించారు. ఈ కాన్ఫరేన్స్‌లో అన్ని కేంద్రాల్లో నియమించిన వెన్యూ సూపర్‌వైజర్లు, లోకల్ ఇన్‌స్పెక్టింగ్ ఆఫీసర్లు, లైన్ డిపార్టుమెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఆర్థిక అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి-డిఆర్ఓ వెంకటాచారి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రతి ఒక్కరూ ఆర్థిక అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మంగళవారం ఏస్.బి.ఐ. ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలు ఆన్‌లైన్ మోసాలకు గురికాకుండా ప్రజలను చైతన్యపరచేందుకుగాను ఫైనాన్షియల్ లిటరసీ వీక్ కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్లను సంబంధిత అధికారులతోకల్సి ఆయన ఆవిష్కరించారు. ఈ వారోత్సవాలు ఈనెల 9వ తేదినుంచి 13వ తేదివరకు జరుగుతాయని డి.ఆర్.ఓ. తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏల్డియం మూర్తి,లా ఆఫీసర్ శ్రీధర్, పి.డి. హౌజింగ్ ఆశోక్ చక్రవర్తి, అదికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ హాస్టల్స్‌తో అడ్డగుట్ట కాలనీ అస్తవ్యస్తం

**● హాస్టల్స్ భారం.. పొంగిపొర్లుతున్న డ్రైనేజీ ● రెసిడెన్షియల్ కాలనీలో కమర్షియల్ హాస్టల్స్ ఇష్టారాజ్యం**



కూకట్ పల్లి మేజర్ న్యూస్,ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని హైదర్ నగర్ డివిజన్ -- అడ్డగుట్ట కాలనీలో నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న అక్రమ హాస్టల్స్ కారణంగా స్థానికుల జీవనం పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది. కుటుంబాలు నివసించే రెసిడెన్షియల్ కాలనీలో కమర్షియల్ హాస్టల్స్ ఇష్టారాజ్యంగా నడుస్తుండటంతో, కాలనీ మౌలిక వసతులు కుప్పకూలుతున్నాయని కాలనీవాసులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అనుమతులకు మించి హాస్టల్స్.. అడ్డగుట్టలో ప్రజల జీవితం దుర్భరం ...** కాలనీలోని కొన్ని హాస్టల్స్‌లో ఒక్కో హాస్టల్‌కు 200 నుంచి 300 మందికి పైగా నివసిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే ఒక్కో బిల్డింగ్‌లో అనుమతికి మించి ఎక్కువ మంది వరకు ఉండటంతో, కాలనీకి అనుకూలంగా రూపకల్పన చేయని డ్రైనేజీ వ్యవస్థపై తీవ్రమైన ఒత్తిడి పడుతోంది.

**డ్రైనేజీ వ్యవస్థ కుప్పకూలింది..**

**అడ్డగుట్టలో తీవ్ర అసౌకర్యం...** అధిక జనసాంద్రత కారణంగా డ్రైనేజీ లైన్లు తట్టుకోలేక ప్రతిరోజూ పొంగిపొర్లుతున్న మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తోంది. దుర్వాసనతో పాటు తీవ్రమైన అసౌకర్యం కలుగుతుండటంతో కాలనీవాసులు ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే ఇబ్బంది పడుతున్న పరిస్థితి నెలకొంది. 100--200 అక్రమ హాస్టల్స్‌తో కాలనీకి పెరుగు తున్న ప్రమాదం అడ్డగుట్ట కాలనీ మొత్తం సుమారు 100 నుంచి 200 అక్రమ హాస్టల్స్ కొనసాగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఇంత పెద్ద సంఖ్యలో హాస్టల్స్ ఉండటంతో డ్రైనేజీ మాత్రమే కాకుండా తాగునీరు, రహదారులు, పారిశుధ్యం వంటి మౌలిక వసతులు కూడా తీవ్రంగా దెబ్బతింటున్నాయి. ముఖ్యంగా వర్షాకాలంలో పరిస్థితి మరింత దయనీయంగా మారుతుందని కాలనీవాసులు వాపోతున్నారు. పిల్లలు, మహిళలు, వృద్ధులకు తీవ్ర ఇబ్బందులు అంటువ్యాధుల ముప్పుతో ఆందోళనలో కాలనీవాసులు డ్రైనేజీ పొంగిపొర్లడం వల్ల పిల్లలు, మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మురుగు నీటి కారణంగా అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెసిడెన్షియల్ కాలనీలో ప్రశాంతంగా జీవించాల్సిన ప్రజలు, అక్రమ హాస్టల్స్ కారణంగా ప్రతిరోజూ నరకయాతన అనుభవిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. నిబంధనలు పట్టించుకోని హాస్టల్ నిర్వాహకులు అధికారుల నిర్లక్ష్యంపై మండిపాటు ఈ సమస్యపై సంబంధిత శాఖల అధికారులు ఇప్పటికైనా స్పందించి, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న హాస్టల్స్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే హాస్టల్ నిర్వాహకులు భవనాలను హాస్టల్స్‌గా కాకుండా, (సింగిల్ / ఫ్యామిలీ) రెసిడెన్సీలుగా మాత్రమే అద్దెకు ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం కొనసాగితే, పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతామని కాలనీవాసులు హెచ్చరిస్తున్నారు.

# ఢిల్లీలో ఎంపి అనిల్ కుమార్ యాదవ్‌ను కలిసిన అనీష్ గంగపుత్ర



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ నేత అనిల్ కుమార్ యాదవ్ ను ఢిల్లీలో యూత్ కాంగ్రెస్ ఖైరతాబాద్ డిస్టిక్ జనరల్ సెక్రెటరీ, కార్వాన్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ అనీష్ గంగపుత్ర మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ బలోపేతంపై చర్చించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పలువురు యూత్ కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# కబ్జా చెర నుంచి పార్క్‌కు విముక్తి

**జక్కిడి నగర్‌లో పార్కు స్థలాన్ని కాపాడిన హైడ్రా**




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని జక్కిడినగర్ కాలనీలో కబ్జా కు గురైన పార్క్ స్థలాన్ని హైడ్రా అధికారులు కాపాడారు. మంగళవారం హైడ్రా ఎల్బీనగర్ ఈస్ట్ జోన్ ఎన్స్పెక్టర్ సైదులు నేతృత్వంలో సిబ్బంది 650 గజాల పార్క్ స్థలానికి సూచిక బోర్డు ఏర్పాటుచేశారు. సాహెబ్‌నగర్ కలాన్ సర్వే నెంబర్ 132, 133లో 1982లో 12 ఎకరాల స్థలంలో సుమారు 161ప్లాట్లతో జక్కిడి కుటుంబ సభ్యులు లే అవుట్ చేశారరు. లే అవుట్ లో 650 గజాల స్థలాన్ని పార్కు కోసం కెటాయించారు. 1985లో లే అవుట్ చేసిన వారే బై నెంబర్ తో పార్కు స్థలాన్ని అమ్మకం చేశారని స్థానికులు ఫిర్యాదు చేశారని అధికారులు తెలిపారు. పార్కు కొనుగోలు దారుడు స్థలానికి ప్రహారీతో పాటు రెండు షెడ్లు నిర్మించారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదు మేరకు క్షేత్ర స్థాయిలో పరిశీలించి పార్కు స్థలాంగా నిర్ధారించాని అధికారులు తెలిపారు. ఈ మేరకు మగళవారం పోలీసుల బందోబస్తు మధ్య ఆక్రమణలు తొలగించి పార్కు చుట్టు ఫెన్సింగ్ వేసిన హైడ్రా అధికారులు సూచిక బోర్డు ఏర్పాటు చేశారు. పార్కును కాపాడడంతో కాలనీ వాసులు అధికారుల తీరుపట్ల హర్షంవ్యక్తం చేశారు.

# సైబర్ భద్రత ఇంటర్నెట్ ఏ.ఐ. వినియోగంపై ప్రతి ఒక్కరు ప్రజలు అవగాహన కలిగిఉండాలి

**డిఆర్ఓ వెంకటాచారి**






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సైబర్ భద్రత,ఇంటర్నెట్,ఏ.ఐ. వినియోగంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని డి.ఆర్.ఓ. వెంకటాచారి అన్నారు. హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సేఫర్ ఇంటర్నెట్ డే కార్యక్రమాన్ని ఎన్.ఐ.సి. ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేఫర్ ఇంటర్నెట్ డే ప్రతి సంవత్సరం ఫిబ్రవరి రెండో మంగళవారం ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించబడుతుందన్నారు. సైబర్ భద్రత,ఇంటర్నెట్ సాంకేతికత,కృత్రిమ మేధను సురక్షితంగా,బాధ్యతాయుతంగా వినియోగించడంపై అవగాహన కల్పించడమే దీని ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఈ రోజుల్లో ఇంటర్నెట్ సాంకేతికత వేగవంతంగా అభివృద్ధి చెందుతుందని,దీనివల్ల ప్రయోజనాలతోపాటు, దుర్వినియోగాలు ఏదురయ్యే అవకాశాలుకూడా ఉన్నాయన్నారు. నకిలీ ఈ-మెయిల్స్,ఫోన్ కాల్స్,సందేశాలు,లింకులు, యుఆర్ఎల్‌లు,డొమైన్ పేర్లను గుర్తించే విధానాలను అధికారులు వివరించారు. ధృవీకరించిన అధికారిక వనరులు,వెబ్‌సైట్లను మాత్రమే వినియోగించాలని,తెలియని లింకులపై క్లిక్ చేయకూడదని,అనధికారిక ఆప్లికేషన్లను డౌన్‌లోడ్ చేయకూడదని,ఓ.టి.పి .లు,యు.పి.ఐ. పిన్‌లు,ఏ.టి.ఎం. పిన్‌లు,కార్డు వివరాలు లేదా వ్యక్తిగత లాగిన్ వివరాలను ఏట్టి పరిస్థితుల్లోను పంచుకోరాదన్నారు. డిప్ ఫేక్ ఫోటోలు,వీడియోలు,వాయిస్ క్లోనింగ్, పరికరాలపై రహస్యంగా నియంత్రణ సాధంచే రిమోట్ యాక్సెస్ సాఫ్ట్‌వేర్,వినియోగదారులను భయపెట్టి మోసం చేసే డిజిటల్ అరెస్టు వంటి కొత్త తరహా సైబర్ ముప్పులపై ప్రత్యేకంగా దృష్టిని సారించాలన్నారు. తల్లిదండ్రులు,సంరక్షకులు,పిల్లలు ఆన్‌లైన్ కార్యకలాపాలపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని, వారు చూసే కంటెంట్,క్లిక్ చేసే లింకులు,డౌన్‌లౌడ్‌చేసే ఆప్లికేషన్లు,ఆడే గేమ్‌లను గమనించాలని,అవసరమైన చోట పెరేంటల్ కంట్రోల్ ఫీచ ర్లను అమలు చేయాలని ఆయన సూచించారు. ఏదైనా సైబర్ మోసం లేదా అనుమానస్పద ఘటన ఏదురైతే,వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెం.1930 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని,నేరం జరిగిన మొదటి ఆరు గంటలను “గోల్డెన్ అవర్”గా భావించి ఆ సమయంలోనే ఫిర్యాదు చేయడం ద్వారా త్వరితగతిన చర్యలు తీసుకునే అవకాశాలు మెరుగుపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు జి. ఆశన్న,ఆర్. కోటాజీ,సి.హెచ్. అనంతం,లా ఆఫీసర్ శ్రీధర్,పర్యవేక్షకులు,వివిధ శాఖల ఉద్యోగులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనాథలు, పేదల ఆకలి తీర్చడంలో మానసిక సంతృప్తి ఉంటుంది

**కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃరాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కృష్ణగోపాల్ సేవా సమితి వారు అనాథ పిల్లలకు అల్పాహారం, , వృద్ధాశ్రమంలో వృద్దులకు మధ్యాహ్న బోజనం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ అనాథలు, పేదలకు అన్నదానం చేయడంలో మానసిక సంతృప్తి ఉంటుందన్నారు. సేవా సమితి కార్యదర్శి సచిన్ అగర్వాల్, సంయుక్త కార్యదర్శి మనోజ్‌గుప్త, ఈసి సభ్యులు సిద్దార్ద్ పాల్చం, సునీల్‌దారాడే, సురేష్ దవాలే, పాకా సతీష్, సంజయ్‌దనావత్ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన : అభివృద్దే ధ్యేయంగా పని చేశా ః కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అభివృద్దిలో భాగంగా మంగళవారం పలు కాలనీలలో కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అభివృద్ది పనులకు శంఖుస్థాపన చేశారు. సచివాలయనగర్ కాలనీలో 693. 25 లక్షల రూపాయలతో ఉమెన్స్ థీమ్ పార్క్ అభివృద్ది, ఎన్జీఓస్‌కాలనీలో 72,30 లక్షల రూపాయలతో సిసి రోడ్లు, రంగారెడ్డి కాలనీలో 46.50 లక్షల రూపాయలతో సి.సి రోడ్ల నిర్మాణానికి కార్పోరేటర్ శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అభివృద్ధి కోసం నిరంతరం ప్రజల మధ్యలో ఉంటు ప్రజా సంక్షేమం కోసం పని చేశానన్నారు. డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో సిసి రోడ్ల నిర్మాణినికి నిధులు మంజూరు చేయించానన్నారు. త్వరలోనే పనులు ప్రారంభయ్యే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రావు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిదులు సోమయాజులు, పంపన వెంకటేశ్వర్‌రావు, సాంబశివరావు, కూర్మారావు, వర్దిని, బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

